# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

| prajakshetram.in |

సంపుటి: 01 సంచిక: 316 హైదరాబాద్ శుక్రవారం 02-05-2025 పేజీలు: 08 వెల 4/-



రిపోర్టర్లు కావలెను

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459


## కర్రెగుట్టలను స్వాధీనం చేసుకున్న

# భద్రతా బలగాలు..

కర్రెగుట్టలను స్వాధీనం చేసుకున్న భద్రతా బలగాలు..

కర్రెగుట్టల్లో 20 వేల మందికి పైగా సాయిధ బలగాలు..

కర్రెగుట్టల్లో మావోయిస్టుల కోసం గాలిస్తున్న భద్రతా బలగాలు..

మావోయిస్టులు వదిలేసిన బంకర్లు, షెల్టర్ జోన్లు గుర్తింపు..



## కేసీఆర్ చేసిన అప్పులు కట్టడానికే లక్షా 2 వేల కోట్లు

# అప్పు తెచ్చినా..

వారానికి ఒక రోజు సెలవు కార్మికుల పోరాట ఫలితమే..

ఖజానా అంతా లూటీ చేసిన పథకాలు ఆపలేదు..

తెలంగాణలో ఆర్థిక మాంద్యం తక్కువ: సీఎం రేవంత్ రెడ్డి..



## మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సమావేశానికి

# కేటీఆర్ కు ఆహ్వానం

కేటీఆర్ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ 2025కు ఆహ్వానం

భారత అభివృద్ధిపై ప్రసంగించనున్న కేటీఆర్

ప్రపంచ స్థాయి ఫోరమ్‌లో భారత దేశ అభివృద్ధి ప్రగతి పంచుకోనున్న కేటీఆర్



# మోడీని కులం పేరుతో దూషించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది..

- కేంద్రం నిర్ణయం తర్వాత ప్రతిపక్షాలు నాటకాలకు తెరలేపుతున్నాయి..
- బీసీ రిజర్వేషన్లలో కాంగ్రెస్ అనేక కుట్రలు చేసింది..
- ప్రధాని మోడీని కులం పేరుతో దూషించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది: కిషన్ రెడ్డి



# విస్తృత స్థాయిలో ప్రజల్లోకి భూ భారతి..

- 555 మండలాల్లో అవగాహన సదస్సులు పూర్తి..
- మార్పుకు నాంది భూ భారతి : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



## ఆర్టీసీ కార్మికులు సమ్మె

# ఆలోచన వీడండి..

దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికులపై ఉంది..

ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ విజ్ఞప్తి..

ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి: సీఎం రేవంత్



## పాలమూరు జిల్లా గత బీఆర్ఎస్ పాలనలో

# నిర్లక్ష్యానికి గురైంది..

ఎస్ఎల్బీసీ టన్నెల్ లో మరణించిన వారి కుటుంబాలకు అండగా ఉంటాం..

ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను త్వరలోనే పూర్తి చేస్తాం..

పాలమూరు జిల్లాను గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైంది: మంత్రి ఉత్తమ్



# దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో..

- రాహుల్ గాంధీ ముందు చూపుతో కులగణన చేయాలన్నాడు..
- భారతదేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో..
- రాష్ట్రంలో కులగణన చేసినందుకు రేవంత్ రెడ్డి హీరో: జగ్గారెడ్డి



## తెలంగాణలో

# ఏసీబీ దూకుడు..

కేవలం 2025 ఏప్రిల్ లోనే 21 కేసులు నమోదు..

లంచం డిమాండ్ చేస్తే 1064 కాల్ చేయాలి: ఏసీబీ



# కర్రెగుట్టలను స్వాధీనం చేసుకున్న భద్రతా బలగాలు..

- **కర్రెగుట్టల్లో 20 వేల మందికి పైగా సాయిధ బలగాలు..**
- **కర్రెగుట్టల్లో మావోయిస్టుల కోసం గాలిస్తున్న భద్రతా బలగాలు..**
- **మావోయిస్టులు వదిలేసిన బంకర్లు, షెలర్ట జోన్లు గుర్తింపు..**

**హైదరాబాద్ మే 01(ప్రజాక్షేత్రం):**

కర్రెగుట్టలో ఉన్న మావోయిస్టుల కోసం భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేస్తున్నారు. కర్రెగుట్టల్లోని పై భాగంలో బేస్ క్యాంపు ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నారు. 10 వేల మందితో కూడిన బేస్ క్యాంపు ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారు. బేస్ క్యాంపు సమీపంలో భారీ సెల్ ఫోన్ టవర్లను సాయుధ బలగాలు ఏర్పాటు చేశాయి. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన బేస్ క్యాంప్ దగ్గర భారీ స్థాయిలో భద్రతను మోహరించారు. బేస్ క్యాంపు వద్దకు డాగ్ స్క్వాడ్, మైన్ ప్రూఫ్ తో పాటు భారీగా ఆయుధాలను మోహరించారు. మావోయిస్టులు వదిలేసిన బంకర్లు, షెల్టర్ జోన్లను భద్రతా బలగాలు గుర్తించారు.

అయితే, కర్రెగుట్టలోని దోబి కొండ, నీలం సారాయి కొండలను ఇప్పటికే భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఇక, కర్రెగుట్టలని మావోయిస్టులు ఖాళీ చేసి ఉంటారని వారు భావిస్తున్నారు. కర్రెగుట్టను అన్ని ప్రాంతాల నుంచి స్వాధీనం చేసుకోవడానికి 20 వేల మందికి పైగా సాయుధ బలగాలు సెర్చ్ ఆపరేషన్ లో పాల్గొన్నాయి.

# మోడీని కులం పేరుతో దూషించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది..

- **కేంద్రం నిర్ణయం తర్వాత ప్రతిపక్షాలు నాటకాలకు తెరలేపుతున్నాయి..**
- **బీసీ రిజర్వేషన్లలో కాంగ్రెస్ అనేక కుట్రలు చేసింది..**
- **ప్రధాని మోడీని కులం పేరుతో దూషించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది: కిషన్ రెడ్డి**

**హైదరాబాద్ మే 01(ప్రజాక్షేత్రం):**

ప్రధాని మోడీ నేతృత్వంలో క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో జరగబోయే జనగణనలో కుల గణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.. ప్రధానికి హృదయపూర్వక ధన్యవాదాలు.. దేశంలో సానుకూలమైన మార్పుకు, కులగణన.. చరిత్రాత్మకమైన కులగణన, చరిత్ర పుటల్లో నిలిచిపోనుంది అన్నారు. ప్రతిపక్ష పార్టీలు నాటకాలకు తెరలేపుతున్నారు.. కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లకు సంబంధించి, కుట్రలు కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. అలాగే, ముస్లింలను తీసుకెళ్లి బీసీల్లో చేర్చడం దారుణం.. కాంగ్రెస్ అన్ని తప్పుడు నిర్ణయాలు చేసింది.. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ రాష్ట్రపతుల అభ్యర్థిత్వాలను వ్యతిరేకించింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

ఇక, మోడీ సర్కార్ ఎన్నో ఏళ్ల పెండింగ్ అంశం ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టుకు తమ వైఖరిని స్పష్టం చేశాక.. వర్గీకరణ అంశంపై కోర్టు కీలక తీర్పు ఇచ్చింది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కనీస ఇంగిత జ్ఞానం లేకుండా మోడీనీ కులం పేరుతో దూషించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. కాంగ్రెస్ మొదటి నుంచి బీసీల పట్ల మొసలి కన్నీరే కార్చింది.. 2018లో మోడీ ప్రధాని అయ్యాక బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్దంగా చట్టం చేశారు.. అన్ని వర్గాలకు న్యాయం చేయ్యాలని.. ఆర్థికంగా వెనకబడిన వర్గాల కోసం విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది మోడీ ప్రభుత్వం అని కిషన్ రెడ్డి అన్నారు.



కాగా, మహిళల సాధికారిత కోసం 35 శాతం రిజర్వేషన్లు కల్పించామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసి.. వాళ్లకు న్యాయం చేసింది మోడీ సర్కార్.. 1981 నుంచి 1931 వరకు కులగణన జరిగింది.. ఆ తర్వాత కులగణ జరక్కుండా కాంగ్రెస్ వ్యవహరించింది.. కులగణనకు కాంగ్రెస్ వ్యతిరేకం అని మండిపడ్డారు. మండలి కమీషన్ నివేదికను రాజీవ్ గాంధీ వ్యతిరేకించారు.. 2010లోనే సుష్మాస్వరాజ్ కులగణన అంశాన్ని లేవనెత్తారు.. సామాజికంగా అన్ని వర్గాలకు లబ్ధి జరగాలి అని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా.. దేశ హితం కోసమేనన్నారు. న్యాయ స్థానాలకు తీర్పుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోంది.. మేం చేసే కులగణనలో మతం ప్రాతిపదికన ఏ మతాలను బీసీల్లో చేర్చేది లేదు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు.

# కేసీఆర్ చేసిన అప్పులు కట్టడానికే లక్షా 2 వేల కోట్లు అప్పు తెచ్చినా..

- **వారానికి ఒక రోజు సెలవు కార్మికుల పోరాట ఫలితమే..**
- **ఖజానా అంతా లూటీ చేసిన పథకాలు ఆపలేదు..**
- **తెలంగాణలో ఆర్థిక మాంద్యం తక్కువ: సీఎం రేవంత్ రెడ్డి..**

**హైదరాబాద్ మే 01(ప్రజాక్షేత్రం):**

రవీంద్ర భారతిలో జరుగుతున్న మేడే వేడుకల్లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారానికి ఒకరోజు సెలవు.. కార్మికుల పోరాట ఫలితమే అన్నారు. ఇక, తెలంగాణలో ఆర్థిక మాంద్యం తక్కువ ఉందన్నారు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు మొదటి సారి మనమే బోనస్ ఇచ్చాం.. సింగరేణిని నిర్వీర్యం చేశారు పదేళ్లు.. కారుణ్య నియామకాలు సరళీకృతం చేశాం.. ఒక కుటుంబమే 7 లక్షల కోట్లు అప్పు చేసింది అని ఆరోపించారు. కార్మికుల పట్ల ఎప్పుడైనా అనుకూలంగా మాట్లాడారా వాళ్ళు.. లక్ష రెండు వేల కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లకు ఇచ్చాడు.. కానీ కట్టిన ముడేళ్లకే కూలి పోయింది అని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులు కట్టడానికి లక్ష రెండు వేల కోట్లు అప్పు తెచ్చిన.. వడ్డీలు కట్టడానికే సరిపోతుంది.. ఏ పథకం అయినా ఆగిందా?.. అని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించారు.

ఇక, ఖజానా అంతా లూటీ చేసినా ఏ పథకం ఆగలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పేద ప్రజల ఇండ్లో సన్న బియ్యం ఇస్తున్నాం.. గుజరాత్ లో కూడా ఏడాదిలో 58 వేల ఉద్యోగాలు ఇచ్చారా?.. నేను ఇచ్చిన.. మనం దివాలా తీశాం.. కేసీఆర్ కుటుంబం మాత్రం కోట్లు వెనకేసుకున్నారు అని ఆరోపించారు. గతంలో మీ ఫోన్ లు స్వేచ్ఛగా మాట్లాడుకున్నారా.. ఇప్పుడు స్వేచ్ఛగా మాట్లాడుకుంటున్నారు.. స్వేచ్ఛ, సంక్షేమం ఇచ్చినం మేమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆర్టీసీ కార్మికులు పంథానికి పోకండని సూచించారు. మిమ్మల్ని ఆదుకుంటాం.. మీ సమస్యలు మంత్రితో మాట్లాడండి.. లేదంటే నా దగ్గర ఉన్న ఖజానా మీకు ఇస్తా.. మీరే చూసి చెప్పండి అన్నారు. బడ్జెట్ పద్మనాభం లాగా తయారైంది నా పరిస్థితి అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండి..

- **ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికులపై ఉంది..**
- **ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ విజ్ఞప్తి..**
- **ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి: సీఎం రేవంత్**

**హైదరాబాద్ మే 01(ప్రజాక్షేత్రం):**


మే డే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు.. కార్మికులు సమ్మె ఆలోచన వీడండి అని కోరారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణా పైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ఇక, కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంది అని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు రాష్ట్రానికి నష్టం చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు అని సూచించారు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని చెప్పుకొచ్చారు.




# పాలమూరు జిల్లా గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైంది..

- **ఎస్ఎల్బీసీ టన్నెల్ లో మరణించిన వారి కుటుంబాలకు అండగా ఉంటాం..**
- **ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను త్వరలోనే పూర్తి చేస్తాం..**
- **పాలమూరు జిల్లాను గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైంది: మంత్రి ఉత్తమ్**



**హైదరాబాద్ మే 01(ప్రజాక్షేత్రం):**

ఎస్ఎల్ బీసీ టన్నెల్ సంఘటన దురదృష్టకరం అని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. బాధ్యతగా ఆ కుటుంబ సభ్యులను ఆదుకుంటాం.. దొరకని ఆరు మృతదేహాలు బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నాం.. ప్రభుత్వపరంగా ఒక్కో కుటుంబానికి 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాం.. జియో లాజికల్ సర్వే సూచన మేరకే రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేశాం.. ఆరు మృతదేహాల ఘటన స్థలంలో క్రిటికల్ కండిషన్ ఉంది, రెస్క్యూ సిబ్బంది ప్రాణాలకు ముప్పు పొంచి ఉండటంతో పనులు ఆపేశాం.. ఎస్ఎల్ బీసీ టన్నెల్ పనుల పూర్తి కోసం హై లెవెల్ టెక్నికల్ ఎక్స్ పర్ట్స్ కమిటీ వేశామన్నారు. 2026 మార్చి 31వ తేదీ వరకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ హామీ ఇచ్చారు.

అయితే, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు వేగవంతానికి చర్యలు చేపట్టి 2027 మార్చి నాటికి ఉదండాపూర్ వరకు నీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రాజెక్టుల కోసం భూ సేకరణకు సత్వర చర్యలకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తున్నాం.. పాలమూరు జిల్లా గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైంది అని ఆరోపించారు. టీఆర్ఎస్ హయాంలో కృష్ణా నది జలాల కేటాయింపులో పాలమూరు, నల్లగొండకు తీరని అన్యాయం జరిగింది అన్నారు. 819 టీఎంసీల కృష్ణ జలాలను ఆంధ్రకు కేటాయిస్తుంటే.. కేసీఆర్ సర్కార్ చోద్యం చూసిందన్నారు. 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు వాటా దక్కింది.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం లక్ష కోట్ల ప్రజాధనం గోదావరి పాలు చేశారు.. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు మరో రెండు ఏళ్లలో పూర్తి చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# విస్తృత స్థాయిలో ప్రజల్లోకి భూ భారతి..

- **555 మండలాల్లో అవగాహన సదస్సులు పూర్తి..**
- **మార్పుకు నాంది భూ భారతి : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్ మే 01(ప్రజాక్షేత్రం):**



భూ భారతి పోర్టల్ విస్తృత స్థాయిలో ప్రజల్లోకి వెళ్లిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూ భారతికి అనూహ్య స్పందన లభిస్తుంది. నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి అయ్యాయి. 555 మండలాల్లో అవగాహన సదస్సులు పూర్తి చేశాం.. భూ సమస్యలపై ఇప్పటి వరకు 11, 630 దరఖాస్తులను స్వీకరించాం.. ఈ నెల 5వ తేది నుంచి జిల్లాకు ఒక మండలం చొప్పున 28 మండలాలలో భూ భారతిని అమలు చేస్తాం అన్నారు. మార్పుకు నాంది భూ భారతి పోర్టల్.. అయితే, 20 జిల్లాల్లో 45 సదస్సుల్లో స్వయంగా నేనే పాల్గొన్నాను అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

# తెలంగాణలో ఏసీబీ దూకుడు..

- **కేవలం 2025 ఏప్రిల్ లోనే 21 కేసులు నమోదు..**
- **లంచం డిమాండ్ చేస్తే 1064 కాల్ చేయాలి: ఏసీబీ**

**హైదరాబాద్ మే 01(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ దూకుడు పెంచింది. అవినీతి, అక్రమాస్తుల కేసుల నమోదుతో దూసుకెళ్తుంది. కేవలం 2025 ఏప్రిల్ నెలలో మొత్తం 21 కేసుల నమోదు అయ్యాయి. 13 ఏసీబీ ట్రాప్ కేసులు, 2 అక్రమాస్తుల కేసులు, 2 క్రిమినల్ దుష్ప్రవర్తన కేసులు, 2 ఆశ్చర్యపరిచే తనిఖీ కేసులు, 2 సాధారణ కేసులు చేసినట్లు ప్రకటించింది. 20 మంది ప్రభుత్వ ఉద్యోగులు అరెస్ట్, రిమాండ్ చేయబడ్డారు. కాగా, 5. 02 లక్షల సొమ్మును ఏసీబీ సీజ్ చేసింది. ఒక అధికారి ఇంట్లో సోదాలు చేసి 3.51 కోట్ల రూపాయల అక్రమాస్తులను గుర్తించింది. మాజీ ENC హరిరామ్ అక్రమాస్తులు మార్కెట్ వాల్యూ ప్రకారమ్ 13.50 లక్షల ఆస్తులుగా గుర్తించారు. లంచం డిమాండ్ చేస్తే 1064 కాల్ చేయాలని తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులు పేర్కొన్నారు.

# మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సమావేశానికి కేటీఆర్ కు ఆహ్వానం

- **భారత అభివృద్ధిపై ప్రసంగించనున్న కేటీఆర్**
- **ప్రపంచ స్థాయి ఫోరమ్‌లో భారత దేశ అభివృద్ధి ప్రగతి పంచుకోనున్న కేటీఆర్**
- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సమావేశానికి హాజరుకానున్నారు.**

**హైదరాబాద్ మే 01(ప్రజాక్షేత్రం):**

ఈ ఏడాది జూన్ 20, 21 తేదీలలో ఇంగ్లాండ్‌లో నిర్వహించబడనున్న ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు ముఖ్యఅతిథిగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. "భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు" అనే థీమ్‌తో జరుగుతున్న ఈ సదస్సును ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ వ్యవస్థాపకుడు సిద్ధార్థ్ సేఠి ప్రకటించారు. కేటీఆర్ తన అనుభవాలను, ఆలోచనలను ఈ సదస్సులో భాగంగా వివిధ దేశాల నిపుణులు, విద్యార్థులతో పంచుకుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా మారతాయని, తద్వారా భారత అభివృద్ధి ప్రస్థానంలో భాగమవడానికి వారందరికీ స్ఫూర్తి కలిగిస్తుందని సిద్ధార్థ్ సేఠి తెలిపారు.

ఈ సదస్సులో, ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయనే అంశంపై ముఖ్యంగా చర్చ జరగనుంది. ఈ వేదికపై కేటీఆర్ భారత దేశ ప్రగతిని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మోడల్‌ను ప్రదర్శించనున్నారు. కేటీఆర్ ఆగమనం ద్వారా భారతదేశం భవిష్యత్తులో ప్రపంచపై చూపే సానుకూల ప్రభావం, నాయకత్వ లక్షణాలు ప్రపంచానికి బలంగా చాటిచెప్పే అవకాశం ఉందని సిద్ధార్థ్ సేఠి చెప్పారు.

ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్, యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతి పెద్ద వేదికగా, భారత పురోగతి, ఆవిష్కరణలను ప్రపంచానికి పరిచయం చేసే ఒక ముఖ్యమైన కార్యక్రమం. ఈ సదస్సు భారత దేశ అభివృద్ధి, సాంకేతిక రంగంలో జరిగిన మార్పులు, గ్లోబల్ సహకార అవకాశాలను పటిష్టపరచడంపై చర్చిస్తుందని చెప్పారు.

# దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో..

- **రాహుల్ గాంధీ ముందు చూపుతో కులగణన చేయాలన్నాడు..**
- **భారతదేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో..**
- **రాష్ట్రంలో కులగణన చేసినందుకు రేవంత్ రెడ్డి హీరో: జగ్గారెడ్డి**

**హైదరాబాద్ మే 01(ప్రజాక్షేత్రం):**




రాహుల్ గాంధీ జోడో యాత్రలో దేశ ప్రజల సమస్యలకు పరిష్కారం చేసే దిశగా అడుగులు వేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. భారత్ జోడో యాత్రలో ప్రధాన అంశం కుల గణన.. కుల గణన చేయాలని రాహుల్ గాంధీ పదే పదే చెప్పారు.. ఇప్పుడున్న కేంద్రం కుల గణన చేస్తామని ప్రకటన చేయడం స్వాగతిస్తున్నాం.. రాహుల్ గాంధీ ముందు చూపుతో ఉన్నాడు అనడానికి కుల గణన ఒకటి.. దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో.. రాష్ట్రంలో కుల గణన చేసినందుకు రేవంత్ రెడ్డి హీరో అని కొనియాడారు. ఇప్పుడు బీజేపీ వాళ్లు సంకలు గుద్దుకున్న లాభం లేదు.. రాహుల్ గాంధీకి ఎంత ముందు చూపు ఉందో అర్థం అవుతుంది.. మోడీ చేయకపోతే.. రాహుల్ గాంధీ ప్రధాని కాగానే ఆయనే చేసే వాడు అని జగ్గారెడ్డి తెలిపారు.

అయితే, రాష్ట్రంలో కుల గణన లెక్కలోకి రాని వారు.. కేంద్ర కుల గణనలో లెక్కకు వస్తారు అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. రెండేళ్ల క్రితమే మోడీ చెప్తే బాగుండేది అనుకుంటున్నారు.. రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని బీజేపీ నేతలకు మింగుడు పడటం లేదు.. రాహుల్ గాంధీ అనే వరకు మోడీ ఎందుకు ఎదురు చూశాడు? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి వచ్చిన ఐడియా మోడీకి ఎందుకు రాలేదంటూ సెటైర్లు వేశాడు. బీజేపీ వాళ్ళ లెక్క పదవుల కోసం ఎదురు చూసే రకం కాదు రాహుల్ కుటుంబం.. వాళ్ళే ప్రధాన మంత్రులను చేస్తారు.. కొందరికి భయం ఉంటది.. రేవంత్ కుల గణన చేసి మార్కులు కొట్టి పడేశాడన్నారు. రేవంత్ కూడా అదృష్టవంతుడు.. రాహుల్ గాంధీ లైన్ లో వెళ్లి జాక్ పాట్ కొట్టేశాడు అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు.

ఇక, కిషన్ రెడ్డి ఇప్పుడు ఏం అన్నా లాభం లేదు అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చెప్పారు. సుష్మ స్వరాజ్ 2010లో అంటే.. ఇప్పటి వరకు ఎందుకు చేయలేదు మీరు.. మీరేం చెప్పినా కుల గణన హీరో రాహుల్ గాంధీ.. కుల గణనలో ఇతర మతాల వారు ఉండరని కిషన్ రెడ్డి కాదు మోడీ చెప్పాలి..

కిషన్ రెడ్డికి ఇష్టం లేదు కదా అని వదిలేస్తారా..?.. ప్రధాని ఏం చెప్తారో చూసి మాట్లాడదాం.. ముస్లింలు భారత దేశ పౌరులు కదా..? అని ప్రశ్నించారు. దేశంలో పుట్టిన హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు అంతా భారత దేశ బిడ్డలే కదా అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# కార్మికులు లేని అభివృద్ధి శూన్యం

- **దేశాభివృద్ధికి కార్మికులే పట్టుకొమ్మలు**
- **బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి. వివేకానంద్.**


**కుత్బుల్లాపూర్ (ప్రజాక్షేత్రం)**

"మేడే" దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు దుండిగల్ మున్సిపాలిటీ పరిధి డి.పోచంపల్లిలోని ఆల్కలీ మెటల్స్ యూనిట్ 2 నందు బిఆర్ఎస్ కార్మిక విభాగం అధ్వర్యంలో నిర్వహించిన కార్మిక దినోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, బిఆర్ఎస్ కార్మిక విభాగం సలహాదారులు, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కార్మిక జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేశాభివృద్ధికి కార్మికులే పట్టుకొమ్మలని, కార్మికులు లేని అభివృద్ధి శూన్యమని అన్నారు. అనంతరం కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ గ్రంధాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, బిఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిక్, ప్రధాన కార్యదర్శి బాల్ రాజ్, కార్మికులు వేణు తదితరులు పాల్గొన్నారు.



# నూతన చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మంద కృష్ణ.

హైదరాబాద్ మే 01(ప్రజాక్షేత్రం):తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల నూతన చీఫ్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన కే.రామకృష్ణారావు ని ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఫలాలు అట్టడుగు ప్రజలకు చేరేలా, సాధారణ ప్రజలకు ప్రభుత్వం అందుబాటులో ఉండేలా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య బలమైన వారధిగా ఉంటూ ఉత్తమైన పరిపాలనకు దోహదపడేలా చీఫ్ సెక్రటరీ గా ముందుకు సాగాలని మంద కృష్ణ మాదిగ ఆకాంక్షించారు.



# మహిళల ఆర్థిక స్థిరత్వమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర ఐటి,పరిశ్రమలు,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.
- పట్టణంలో 410 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.
- మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు.

**మంథని,పెద్దపల్లి బ్యూరో,మే01(ప్రజాక్షేత్రం):**మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుందని రాష్ట్ర ఐటి,పరిశ్రమలు,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.గురువారం మంత్రి శ్రీధర్ బాబు మంథని పట్టణంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు.మంథని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో శ్రీపాద కుట్టు మిషన్ కేంద్రం,ఇందిరా మహిళా శక్తి ద్వారా ఏర్పాటు చేసిన 2.5 లక్షల విలువ గల మొబైల్ క్యాంటీన్,మార్కెట్ ఏరియాలో 5 లక్షల విలువగల నైనిక నైటీస్ ఫ్యాషన్ వేర్ మ్యాచింగ్ సెంటర్ ను మంత్రి ప్రారంభించారు.పాత పాల కేంద్రంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు అనువైన స్థలం పరిశీలించారు.మొబైల్ క్యాంటీన్ ప్రారంభించిన మంత్రి అధికారులతో కలిసి టిఫిన్ చేసి చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మహిళలకు ఆదాయం మార్గాలు పెరగాలి,వారి కుటుంబాలు ఆర్థికంగా పటిష్టం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలచే కుట్టు మిషన్ కేంద్రాలు,మొబైల్ క్యాంటీన్,వివిధ వ్యాపార యూనిట్ల స్థాపనకు కృషి చేస్తున్నామని అన్నారు.మంథని పట్టణంలో మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి శ్రీపాద కుట్టు మిషన్ కేంద్రం ద్వారా 10మంది మహిళలకు ఉపాధి లభిస్తుందని,ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ మహిళా సంఘాలకు ప్రభుత్వం అప్పగించిందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పించాలని ప్రయత్నంతో మంథని లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.మహిళ సోదరీమణులు వ్యాపార విస్తరణలో ఎటువంటి కార్యాచరణ తీసుకున్న ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించామని,ఉచిత బస్సు ప్రయాణం ద్వారా అనేక మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని,ప్రయాణాలు చేస్తూ వాణిజ్య వ్యాపార రంగాలలో ఎదిగేందుకు ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నారని మంత్రి తెలిపారు. మంథని పట్టణంలో ఇండ్లు లేని నిరుపేదలకు మొదటి జాబితాలో 410 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని,ఇండ్ల స్థలం లేని వారికి కూడా పంపిణీ చేసేందుకు ప్రభుత్వ స్థలం గుర్తించే కార్యక్రమం కలెక్టర్,ఆర్డిఓ ఆధ్వర్యంలో జరుగుతుందని అన్నారు.ప్రజలు ఓపికతో ఉండాలని ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని మంత్రి పేర్కొన్నారు.

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ..**

మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పక్కా ప్రణాళికలతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద క్యాంటీన్ల ఏర్పాటు,ప్రభుత్వ పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి వివిధ అంశాలలో మహిళలకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్,మున్సిపల్ కమిషనర్ మనోహర్,తహసీల్దార్ కుమార స్వామి ,సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



# మల్కాపూర్ లో గ్రామపంచాయతీ కార్మికుల ఆత్మీయ సమ్మేళనం



**కొండాపూర్,మే 01 (ప్రజాక్షేత్రం):**

మే డేను పురస్కరించుకొని మల్కాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ నర్సింలు కుమారుడు జోగన్న,ప్రవీణ్ గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులను, వీధి దీపాల నిర్వహణ కార్మికులను మరియు నీటి సరఫరా కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సేవలను కొనియాడారు మరియు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు సాబెర్ అలీ టీపీటీఫ్ జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్,మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్ శ్రీ రమేష్,గ్రామ పెద్దలు మోహన్, కలకుంట్ల అనిల్,మునగాల వీరేశం, సుదర్శన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంజనేయులు,మల్కాపూర్ గ్రామ యువకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపాలెం మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి.
- తాలు,తరుగు పేరిట కోతలు పెట్టి రైతులకు ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించేది లేదు.
- ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యం శుభ్రపరిచే జల్లెడ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి
- విధుల పట్ల నిర్లక్షం వహించిన రఘునాథపాలెం ఏపియం పై చర్యలకు ఆదేశం.

**ఖమ్మం,మే 01(ప్రజాక్షేత్రం):**రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేయాలని,తాలు లేకుండా,తేమ శాతం 17 కి రాగానే సీరియల్ ప్రకారం కాంటా వేసి లారీల ద్వారా ధాన్యం వెంటనే మిల్లులకి తరలించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలంలో పర్యటించారు. పాపటపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి గ్రామ సమైక్య ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో నిర్వహణ రిజిష్టర్లు, రైతులు తెచ్చిన ధాన్యం తేమశాతం, గన్నీ బ్యాగుల వివరాలు పరిశీలించారు. రైతులతో కలెక్టర్ ఏ రకం ధాన్యం తీసుకువచ్చారని అడిగగా, అర్ఎన్ 1504 తెలంగాణ సోనా రకం వడ్లు తీసుకువచ్చామని రైతులు సమాధానమిస్తూ, పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తేమశాతం తక్కువ వచ్చినా తూకం వేయట్లేదని, తాలు పేరున 6 నుంచి 8 శాతం కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణం చూస్తే, ఎప్పుడు ఆకాల వర్షం వచ్చి, చేతికి వచ్చిన పంట నష్టపోతామని కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు పై పలుమార్లు మిల్లర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని, నాణ్యమైన ధాన్యం తేమ శాతం 17 రాగానే సీరియల్ ప్రకారం కాంటా వేసి లారీల ద్వారా ధాన్యం సేకరించాలని స్పష్టంగా తెలిపినట్లు, తాలు పేరుతో తరుగు తీస్తే సహించమని,అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటు చేసి టార్పాలిన్ పట్టాలు, గన్నీ బ్యాగులు ఎన్ని ఉన్నాయో,వివరాలు ఉంచాలని,ధాన్యం శుభ్రపరిచే జల్లెడ ఉండాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన విధులో నిర్లక్ష్యం చేసిన రఘునాథపాలెం ఏపిఎం పై తక్షణ చర్యలు తీసుకోవాలని డిఆర్డివో సన్యాసయ్యకు కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అకాల వర్షాల వల్ల నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు.అవసరమైన మేర గన్ని బ్యాగులు,టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు. తేమ రాగానే ధాన్యం కాంటా వేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలని,అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా,సాఫీగా కొనుగోలు ప్రక్రియ కొనసాగేందుకు, నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని,తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని,నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని సూచించారు. రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డేటా ఎంట్రీ చేయాలని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని,ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట మండల వ్యవసాయ అధికారి శివకుమార్,అంజలి రైతులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పాలమూరు రంగారెడ్డి రిజర్వాయర్ పనులను త్వరగా పూర్తి చేయండి

- అందుకోసం అధికారులు చర్యలు తీసుకోండి
- ఇరిగేషన్ శాఖ అధికారులకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశం
- నార్లాపూర్, ఏదుల పేస్ 2 రిజర్వాయర్ల సందర్శన

**వనపర్తి ప్రతినిధి మే 01(ప్రజాక్షేత్రం):**పాలమూరు రంగారెడ్డి రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లాలోని నార్లపూర్, వనపర్తి జిల్లాలోని ఎదుల ఫేజ్ 2 రిజర్వాయర్లను సందర్శించారు. మధ్యాహ్నం ఎదుల రిజర్వాయర్ వద్ద హెలికాప్టర్ ద్వారా చేరుకోగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మంత్రికి పూల బొకే ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బి. సంతోష్ , ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లతో కలిసి ఎదుల రిజర్వాయర్ ఫేజ్ 2 ను పరిశీలించారు. అనంతరం ఎదుల టన్నెల్ ను సందర్శించి పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఇరిగేషన్ శాఖ ఎస్. ఈ విజయ భాస్కర్ రెడ్డి, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు మంత్రి వెంట ఉన్నారు.



# సీఐటీయూ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఘనంగా మే డే ఉత్సవాలు

**వలిగొండ,మే 01(ప్రజాక్షేత్రం):** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సిఐటియు అనుబంధ సంఘాలు భవన కార్మిక సంఘం అమాలి కార్మిక సంఘం గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్గస్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తర్కపల్లి సురేందర్ అన్నారు.ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ మే 1న తేదీ అంతర్జాతీయ కార్మికుల పండుగని కార్మికులు జరుపుకుంటున్నారు అని అన్నారు.అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కాలరాస్తూ 12 గంటల పని విధానాలను ముందుకు తీసుకొస్తుందని విమర్శించారు.కార్మికులు రోజుకు 12 నుంచి 16 గంటల పని విధానం వద్దన్న రోజుకు 8 గంటల పని విధానం కావాలని అమెరికాలోని చికాగో నగరంలో వేలాది మంది కార్మికులు సమ్మె చేసి ఎనిమిది గంటల పని పోరాడి సాధించుకున్న రోజు మే ఒకటవ తేదీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం,గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కార్యదర్శి కొండే నరసింహ,రాములు,అమాలి సంఘం నాయకులు జని జంగయ్య తదితరులు పాల్గొన్నారు.






# అసకర్ ఐటీ సంస్థ నూతన కార్యాలయం ఏర్పాటు

- ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్
- అసకర్ మెరుగైన సేవలను పరిశ్రమలు అందిపుచ్చుకోవాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్

**శేరిలింగంపల్లి మే 01(ప్రజాక్షేత్రం):**హైదరాబాద్ మహానగరానికి తలమానికమైన హైటెక్ సిటీలో వివిధ రకాల పరిశ్రమలలో నైపుణ్యం, సాంకేతిక సేవలు అందించడానికి అందుబాటులోకి అసకర్ ఐటి సంస్థ కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమని మంత్రి పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లు కొనియాడారు. గురువారం హైదరాబాద్ హైటెక్ సిటీ సైబర్ టవర్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అసకర్ ఐటీ ఇంజనీరింగ్ సంస్థ ప్రధాన కార్యాలయాన్ని సంస్థ ఫౌండర్ ప్రభంజన్ రెడ్డి, జనరల్ మేనేజర్, హెచ్ఆర్ సాయికుమార్ లతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్ లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మెకానికల్, సివిల్ ,ఎలక్ట్రికల్, కెమికల్ వంటి కోర్ ఇంజనీరింగ్ శాఖలకు సేవలు అందిస్తున్న అసకర్ ఐటీ సంస్థ వారు ఏర్పాటు చేసిన ప్రధాన కార్యాలయం ద్వారా మరింత పురోభివృద్ధి సాధించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ,స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అకాంక్షించారు. ఇంజనీరింగ్ రంగంలో వివిధ రకాల సేవలను అందించడంతో పాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను, పరిష్కారాలను అందిస్తామని అసకర్ ఐటీ ఫౌండర్ ప్రభంజన్ రెడ్డి తెలిపారు. ప్రీ బిడ్ ఇంజనీరింగ్, బిల్డ్ ఇంజనీరింగ్, స్మార్ట్ కన్వర్షన్స్ , ప్రొక్యూర్ మెంట్ సపోర్ట్, ఫ్యాబ్రికేషన్, ప్రాజెక్ట్, నిర్వహణ, నాణ్యత నిర్వహణ, మ్యాన్ పవర్ తదితర సేవలను ఇంజనీరింగ్, సాఫ్ట్ వేర్ సంస్థలకు అందిస్తుందిస్తున్నామని వివరించారు. దీంతో పాటు చమురు, గ్యాస్, పెట్రోకెమికల్, రిఫైనరీ, లోహాలు, ఖనిజాలు, పవర్, క్రయోజెనిక్స్, రసాయనాలు, ఎరువులు, నీటి శుద్ధి ,మౌళిక సదుపాయాలు, భవన రంగాల్లో ఇంజనీరింగ్ సేవలు అందిస్తున్నామని తెలిపారు.

# మిల్లర్లు సన్నరకం వడ్లతో పాటు 5000 బస్తాల దొడ్డు వడ్లు దించుకోవాలి

**-అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు**

**వనపర్తి ప్రతినిధి మే 01(ప్రజాక్షేత్రం):**సన్న రకం వడ్లతో పాటు ప్రతి మిల్లరు 5 వేల బస్తాల దొడ్డు వడ్లు విధిగా దించుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో మిల్లర్లు మిల్లు అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వ్యాసంగి సీజన్లో సన్నవడ్లతో పాటు కొంతమంది రైతులు దొడ్డు వడ్లు సైతం పండించారని ఇది దాదాపు జిల్లాలో దాదాపు 1.40 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఉంటుందన్నారు. అందువల్ల సన్న వడ్లతో పాటు ప్రతి మిల్లు 5000 బస్తాల దొడ్డు రకం వడ్లు తీసుకోవాలని సూచించారు. లేని పక్షంలో నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అదేవిధంగా బాయిల్డ్ రైస్ మిల్లులకు 60 శాతం దొడ్డు రకం, 40 శాతం సన్న రకం వడ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. మిల్లర్లు తమ మిల్లుకు వచ్చిన ధాన్యాం లోడ్ ను త్వరగా దించుకొని లారీలను తిరిగి పంపించాలని ఆదేశించారు. ధాన్యం తీసుకోవడానికి మిల్లర్లు అగ్రిమెంట్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. డిఫాల్ట్ అయి ఉన్న మిల్లర్లు 25% బ్యాంక్ గ్యారంటీ అఫిడవిట్ విధిగా ఇవ్వాలని అదేవిధంగా డిఫాల్ట్ లేని మిల్లర్లు 10 శాతం బ్యాంకు గ్యారంటీ కచ్చితంగా ఇవ్వాలని సూచించారు. గత సీజన్ సంబంధించి సీఎంఆర్ రైసు ఇచ్చే ప్రక్రియ వేగవంతం చేయాలని ఇప్పటివరకు జిల్లా నుంచి 56శాతం పూర్తికాగా ఇంకా 44 శాతం ఇవ్వాల్సి ఉందని తెలియజేశారు. జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్ డిఎం జగన్మోహన్, మిల్లర్ అసోసియేషన్ సభ్యులు, మిల్లు యజమానులు పాల్గొన్నారు.



# పహల్గాం మృతులకు ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో నివాళి

**కొండాపూర్,మే 01 (ప్రజాక్షేత్రం):**పహల్గాం లో పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన మారణ హోమాన్ని నిరసిస్తూ మండల పరిధిలోని అనంత సాగర్ గ్రామంలో తాజా మాజీ ఉప సర్పంచ్ ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో కుల మాతాలకు అతీతంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించి మృతులకు నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ పర్యాటకుల పై పాకిస్తాన్ ఉగ్ర వాదులు జరిపిన దాడి హేయమైందన్నారు.భారత్ పాకిస్తాన్ కు సరైన బుద్ధి చెప్పాలని కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ ఉగ్రవాదులకు ఏరి పారేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామంలో యువకులు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఇందిరా భవన్ లో మేడే సందర్భంగా శ్రామిక శక్తి అవార్డుల పంపిణీ

- అవార్డు అందుకున్న ఐఎన్టీయూసీ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు ఎస్కే బడే సాబ్
- భద్రాద్రి భువనగిరి జిల్లా ఐఎన్టీయూసీ సహాయ కార్యదర్శి రాచకొండ లింగస్వామి

**నారాయణపురం,మే 01 (ప్రజాక్షేత్రం):** మే డే సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం అయినా ఐఎన్టీయూసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం రోజు హైదరాబాద్ గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ చైర్మన్ ఆర్ ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఐఎన్టీయూసీ అభివృద్ధికి కార్మిక సంక్షేమానికి కృషి చేసిన కార్మిక నేతలకు కార్మిక శక్తి అవార్డులను ఇందిరా భవన్ లో ప్రధానం చేయడం జరిగింది.ఈ అవార్డులు యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలనికి చెందిన ఐఎన్టీయూసీ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు ఎస్కే బడేసాబ్ మరియు ఐఎన్టియుసి యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ లింగస్వామి కి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పీసీసీ అధ్యక్షుడు వి హనుమంతరావు చేతుల మీదుగా ప్రధానోత్సవం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్కే బడేసాబ్, రాచకొండ లింగస్వామి మాట్లాడుతూ తమకు అవార్డు రావడానికి సహకరించిన ఐఎన్టియుసి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి కి మరియు జిల్లా ఉపాధ్యక్షులు కరంటొతో ప్రజ్ఞా నాయక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ అవార్డు తమ పనితనానికి గౌరవప్రదంగా స్వీకరిస్తున్నామని దీని ద్వారా మాకు మరింత బాధ్యత పెరిగిందని అదేవిధంగా మునుముందు ఐఎన్టీయూసీ బలోపేతానికి కృషి చేస్తాం అని కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటామని,ప్రతి కార్మికునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో షేక్ కైసర్ మరియు ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన కార్మిక నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మాధవరెడ్డి గారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**దేప శ్యాంసుందర్ ముదిరాజ్**

**చౌటుప్పల్,మే 01(ప్రజాక్షేత్రం):** దివంగత మాజీ హోంశాఖ మంత్రి వర్యులు స్వర్గీయ శ్రీ ఎలిమినేటి మాధవరెడ్డి జయంతి సందర్భంగా చౌటుప్పల్ మండల పరిధిలోని దండు మల్కాపూర్ గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన నందమూరి యువసేన రాష్ట్ర నాయకులు మరియు మాజీ వార్డు మెంబర్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్. అనంతరం శ్యాంసుందర్ మాట్లాడుతూ మాధవ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్రవేశారని అన్నారు. అలాగే ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి మాధవరెడ్డి ఎనలేని కృషి చేశారని ఈరోజు దండు మల్కాపూర్ గ్రామం ఇంత అభివృద్ధి పథంలో ఉందంటే ఆనాడు మాధవరెడ్డి చేసిన పనులు మరియు అయన ఆశయ సాధనకై దండు మల్కాపూర్ గ్రామానికి వారి సతీమణి శ్రీ ఉమా మాధవరెడ్డి పంపిణీ చేసినటువంటి ఘాట్ కంచె భూముల పంపిణి గ్రామానికి బిక్ష అని ఇలాంటి మరెన్నో కార్యక్రమాలన్ని నిదర్శనమని అన్నారు.





సాధారణ కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర రాజకీయాల్లోకి ఎదిగిన మాధవరెడ్డి జీవితం నేటి తరం యువతకు ఆదర్శమని మాధవరెడ్డి గారిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో అభిమానులు దేప నాగేష్,బుర్ర అయోధ్య,యండి షాదిక్,పబ్బ శ్రీనివాస్,సుంకరి సత్యనారాయణ,పటేల్ వెంకట్ రెడ్డి,గుర్రం అంజయ్య,ఎలంకి వెంకటయ్య,రాచర్ల భద్రయ్య, చింతకింది బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడుతలో అత్యంత నిరుపేదలకు మాత్రమే

**ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కరంటోతూ ప్రజ్ఞా నాయక్**

**నారాయణపురం,మే 01(ప్రజాక్షేత్రం):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో పార్టీలకతీతంగా అత్యంత నిరుపేదలు ఇల్లు లేని వారికి మాత్రమే మొదటి ప్రాధాన్యత ఉంటుందని ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కరంటోతూ ప్రజ్ఞా నాయక్ హైదరాబాదులోని గాంధీ భవన్ లో మీడియా ముఖంగా తెలియజేశారు.గ్రామాలలో చోట మోట లీడర్లు మరియు అధికారులు మీకు ఇండ్లు ఇప్పిస్తామని మాకు కొంత డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని వారు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల గురించి ఎవరు డబ్బులు ఇవ్వకూడదని ఆయన అన్నారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందని ప్రస్తుతం మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వారు తెలిపారు.ఇప్పుడు రానటువంటి వారికి రెండవ విడత మరియు మూడవ విడత అవకాశం వుంటుంది అని అయన అన్నారు. స్థానిక నాయకులు గ్రామాలలో ఇల్లు లేని వారి వద్ద డబ్బులు వసూలు చేయవద్దు అని అలా చెస్తే ప్రభుతానికి చెడ్డ పేరు తెచ్చిన వారు అవుతారని దీని ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇబ్బందులు తలెత్తుతాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు ఎస్కే బడే సాబ్,మైనార్టీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ తదితరులు పాల్గొన్నారు




# పది ఫలితాల్లో మెరిసిన గాంధీజీ టాపర్లను అభినందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**నాంపల్లి,మే 01(ప్రజాక్షేత్రం):** తెలంగాణ ప్రభుత్వం బుధవారం నాడు ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో నాంపల్లి గాంధీజీ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థి వరికుప్పల విగ్నేష్ 549/600 మండల మొదటి ర్యాంక్ సాధించాడు. గురువారం నాడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు క్యాంపు కార్యాలయం నందు ఘనంగా సన్మానించి,అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతమైన చల్లవాని కుంట చెందిన అబ్బాయి 549 మార్కులతో మండల మొదటి ర్యాంకును సాధించడం గర్వకారణమని,అబ్బాయి కి విద్యను అందించిన గాంధీజీ విద్యాసంస్థల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అభినందిస్తున్నానని తెలిపారు. మండల స్థాయి పాఠశాలల్లో గాంధీజీ పాఠశాల మొదటి,రెండవ మండల ర్యాంకులు సాధించడం అభినందనీయమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు మట్టిలో మాణిక్యాలై పది లో మెరిసారని అన్నారు.గాంధీజీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారన్నారు.నాంపల్లి గాంధీజీ పాఠశాల విద్యార్థులు రికార్డు స్థాయిలో 100% పాస్ కావడంతో పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులలో ఎల్లవేళలా పోరాడే తత్వం ఉండాలన్నారు. మండలరెండవ ర్యాంకు జాల కావ్య 543/600 సాధించినది. అలాగే మేకల ధనలక్ష్మి 537/600,నరెడ్డి వైష్ణవి 537/600,బెల్ది వర్షిత్ 532/600,షేక్ తబుసం 531/600,అమరావరపు వరుణ్ తేజ్ 526/600 మార్కులు సాధించారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,డైరెక్టర్ సరికొండ వెంకన్న,కర్నాటి నాగరాజు,ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ,చిలుకూరి రామేశ్వరి,సత్యనారాయణమూర్తి,ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో నాంపల్లి మండలం లో ఘనంగా మేడే

- మే 20 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి
- పోరాటం ద్వారానే హక్కులు సాధించుకోవడం జరుగుతుంది

**నాంపల్లి,మే 01(ప్రజాక్షేత్రం):** పోరాటం ద్వారానే హక్కులు సాధించుకోవడం జరుగుతుందని దేశంలో ప్రజలను పట్టిపీడించే దోపిడీదారుల రాజ్యం పోయి దేశ సంపద సృష్టిస్తున్న కార్మికుల రాజ్యాం కొరకు పోరాడుదాం అని కార్మిక కర్షక హక్కులకై నిరంతరం కృషి చేద్దామని సిపిఎం నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. నాంపల్లి మండల కేంద్రంలో సిఐటియు సిపిఎం ఆధ్వర్యంలో మండలంలో వివిధ గ్రామాలలో వివిధ రంగాల కార్మికులు ఎర్ర జెండా ఎగురవేసి ఘనంగా మేడే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సిఐటియు కార్యాలయం నుండి అంగడి బజార్ బస్టాండు అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం సెంటర్లో సభ నిర్వహించారు. అమెరికా నగరం చికాగో పట్టణంలో లక్షలాదిమంది కార్మికులు 12 గంటల పని విధానం రద్దుయ్యే వరకు పోరాడి వేలది మంది కార్మికులు ఆత్మబలిదానం చేసిన రోజు మే 1 మే డే దినోత్సవం అని తెలిపారు. సమస్త ప్రజలకు మేడే శుభాకాంక్షలు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచడం కార్మికుల చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ల ద్వారా కార్మికులను అణిచివేసే కుట్రలకు పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ దేశంలో కార్మిక కర్షక రాజ్యం ఆవిర్భావం తప్పక జరుగుతుందని అన్నారు. సిఐటియు సిపిఎం నిరంతరం కర్మిక ప్రజా సమస్యలపై పోరాటాల నిర్వహిస్తుందని భూమి బుక్తీ విముక్తికై సాగిన తెలంగాణ సాయుధ పోరాట వారసులుగా భవిష్యత్తులో అనేక ఉద్యమాలకు రూపకల్పన చేస్తామని తెలియజేశారు.హమాలి అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆశ అంగన్వాడి స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని విఓఎ మధ్యాహ్న భోజనం కార్మికులు భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు,నాయకులు సిపిఎం మండల కమిటీ సభ్యులు వాషిపాక మల్లింగం, లక్ష్మయ్య,రాములు గోవిందరాజు,తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్(సిఐటియు )మండల అధ్యక్షుడు పల్లెటి హరికృష్ణ,ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నాంపల్లి శంకర్, అశోక్,హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పూల శివ,గోపాల్, యాదయ్య,సిఐటియు వివిధ రంగాల కార్మికులు నాంపల్లి శ్రీనివాస్,ఆంజనేయులు, డ్యూటీ నరసింహ,కాంసెట్టి శ్రీకాంత్,పురుషోత్తం, మరియమ్మ,వెంకటయ్య ఎల్లయ్య,అరుణమ్మ,కుశయ్య కృష్ణ శ్రీశైలం వెంకటయ్య లక్ష్మయ్య,ఎల్లయ్య ఎల్లమ్మ నరేష్,నిరంజన్,తేజ,ఈరమ్మ ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు రామావత్ కవిత,సునీత లలిత కవిత సైదమ్మ రేణుక తదితరులు పాల్గొన్నారు.



# భళా..విద్యార్థులు..!

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ**

**నర్సంపేట,మే 01(ప్రజాక్షేత్రం):** నర్సంపేట మండల పరిధిలోని ఇటుకాలపల్లి జెడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ప్రతిభను చాటారు.తాళ్లపల్లి నికిత 530 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు.బోరగాని మనస్విని 528,ఎండీ. చాందిని 527,బీ రుచిత 521 తరువాతి స్థానాల్లో ఉన్నారు. దాదాపుగా పది మందికి పైగా 500 పైగా మార్కులు సాధించడం విశేషం.ఉన్న వసతులతోనే ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఇటుకాలపల్లి పాఠశాల నడుస్తుండటం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు పీ రమాదేవి ఆధ్వర్యంలో అభినందించారు.పట్టుదలతో మరింత కృషి చేస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్ శ్రీమతి పొన్నం మహేశ్వరి, సీనియర్ ఉపాధ్యాయులు కిరణ్,సుధాకర్,రఘుపతి, వెంకటయ్య,పూర్వ విద్యార్థి మొదటి బ్యాచ్ టాఫర్ నాంపల్లి మురళీధర్,సీఆర్పీ సునీల్ తదితరులు పాల్గొన్నారు.




# నియంతృత్వ పాలనకు చెరమగీతం తప్పదు:ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

**సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా పోరాటాలే శరణ్యం**

**నర్సంపేట,మే 01(ప్రజాక్షేత్రం):** వినాశనకర విధానాలతో ప్రజలను దోచుకునే నియంతృత్వ పాలనకు చరమగీతం తప్పదని అందుకు ఎర్ర జెండా పోరాటాలే శరణ్యమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు.గురువారం రోజు అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంసిపిఐ యు జిల్లా కార్యాలయం ఓంకార్ భవన్ లో పార్టీ జిల్లా కార్యదర్శి మేడే జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన చికాగో కార్మికుల పోరాటం ప్రపంచ కార్మికుల హక్కుల పోరాటాలకు దిక్సూచిగా నిలిచిందని ఆ పోరాట స్ఫూర్తితో వెలసిన ఎర్రజెండా కష్టజీవుల హక్కుల కోసం మార్క్సిజం లెనినిజం పునాదుల మీద సమ సమాజ స్థాపన కోసం ముందుకు సాగుతున్నదని ఈ క్రమంలో దేశంలోని మోడీ ప్రభుత్వం సాగిస్తున్న మతోన్మాద నియంతృత్వ పాలన వ్యతిరేకంగా రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ శ్రమకు తగిన ఫలితంగా పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టుల ఐక్యత కోసం ఎంసిపిఐ (యు) నిరంతరం కృషి చేస్తుందని ఆర్ ఎం పి ఐ మరియు ఇతర కమ్యూనిస్టులతో కలిపి కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీగా ఏర్పడి దేశంలో పనిచేస్తుందని భవిష్యత్తులో అన్ని కమ్యూనిస్టు పార్టీలను కార్మిక ప్రజా సంఘాలను ఐక్యం చేసేదిగా తమ వంతు కృషిని కొనసాగిస్తుందని తెలిపారు.దోపిడీకి వ్యతిరేకంగా రాజకీయాలకతీతంగా కష్టజీవులు కదిలి ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాలి బాబురావు,జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్,నగర నాయకులు ఐతం నాగేష్, అప్పనపురి నర్సయ్య, రాయినేని ఐలయ్య, జటబోయిన నరసయ్య,మాలి ప్రభాకర్,ఎగ్గెని మల్లికార్జున్, నలివెల రవి తదితరులు పాల్గొన్నారు.



# దబ్బురిపేట లో ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలు.

**ఖానాపూర్,మే01(ప్రజాక్షేత్రం)** ఖానాపురం మండల పరిధిలోని దబ్బురిపేట గ్రామంలో మేడే జెండా ఎగరవేయడం జరిగినది. అనంతరం మేడే ప్రతి సంవత్సరం 1 వ తేదీన ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు దీని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం గా పరిగణిస్తారు ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం జరిగిన పోరాటాలను గుర్తు చేసుకునే గొప్ప పండుగ రోజు మే డే కార్మికులు రోజు ఎనిమిది గంటలు పని సమయం కోసం పోరాడారు అలా పోరాడే క్రమంలో కార్మికుల ఉద్యమాన్ని జీర్ణించుకోలేని సామ్రాజ్యవాదులు శ్రమ దోపిడీదారులు ఉద్యమిస్తున్న కార్మికుల పైన తూటాల వర్షం కురిపించి ఎంతోమంది కార్మికులను పట్టణ పెట్టుకున్నారు తూటాల దెబ్బతిని రక్తపు మడుగులో నేలరాలిన కార్మికుల రక్తంలో తడిచిన చొక్కా తీసుకుని ఉద్యమించారన్నారూ.ఈ కార్యక్రమంలో టక్టర్ సంఘం అధ్యక్షుడు రాయల చైతన్య, హమాలి సంఘం అధ్యక్షులు బోల మధుకర్,మేస్త్రి సంఘం అధ్యక్షులు సిద్దమైన పాపయ్య,ధనస సురేష్ కుమార్,పుల్లయ్య,అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థుల విజయకేతనం

**సుల్తానాబాద్,మే 01(ప్రజాక్షేత్రం):** సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయి మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ఏ.సౌజన్య (583),డి.నందు ప్రియ (582), ఎన్.రోహిత్ రెడ్డి (582) రాష్ట్రస్థాయి మార్కులు సాధించడమే కాక పరీక్షలకు హాజరైన 53 మంది విద్యార్థులలో 43 మంది విద్యార్థులు 520 కు పైగా మార్కులను సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థ చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందిస్తూ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడం హర్షనీయమని,విద్యార్థుల విద్యా ప్రగతి ధ్యేయంగా అత్యుత్తమ విద్యా ప్రణాళికతో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# స్కూల్ జోన్ స్థలము లో అక్రమ నిర్మాణం పర్వాలేదా? తొలగించాలి

- గ్రామస్తులు పత్రిక సమావేశంలో ఆవేదన వెల్లడి
- అధికారులు...అసలు పటించుకోరా?
- ప్రభుత్వ భూమి అన్యాక్రాంతము అవుతుంది
- ప్రకటనలకే పరిమితం అయితే ఎలా?
- ఎన్ని సార్లు,ఎంత మందికి ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యము
- కూటమిలో ఉన్న తెదేపా ప్రముఖ నాయకుడే అడ్డుపడుతున్న వైనం!




**పరవాడ,మే 1(ప్రజాక్షేత్రం):** స్థానిక దేశ పాత్రునిపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలో, సుబ్బ రాజు నగర్, లే అవుట్ వన్, సర్వే నెం: 337/1 లో లేఅవుట్ యల్.పి.నెం:25/1984, అక్రమ నిర్మాణంలో వివాద పూరీతం గల స్కూల్, పార్క్ స్థలం కోసం దేశాపాత్రునిపాలెం గ్రామపెద్దలు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో స్కూల్ జోన్, ఆట స్థలం కబ్జా కు గురవుతుందని పెద్దలు ఆవేదన వ్యక్తం చేశారు, భూ యజమాను లు అధికారులకు, రాజకీయ పార్టీల నాయకుల కు ఎన్ని మార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోతే ఎక్కడ కీ వెళ్ళితే న్యాయం జరుగుతుంది అని వా పోతున్నారు, స్థలం కొనే ముందు ఉడా లేఅవుట్ ప్లాన్ ప్రకారం, లక్షల ఖర్చు చేసి భూములు కొని, లక్షలలో భవన నిర్మాణం చేస్తే, ఆ ప్రాంతం ప్రజలు భవిష్యత్ ప్రణాళిక లో భాగంగా రోడ్లు, కాలువలు, క్రీడాలకు ఆట స్థలం, విద్య కోసం, పార్కులు మరియు లేఅవుట్ కాలనీ వాసులకు ఉపయోగం పడే అభివృద్ధి కోసం ప్రతీ లే అవుట్ లో కొంత ఖాళీ స్థల కేటాయింపు నియమా,నిబంధనలు ప్రకారం తప్పనిసరిగా ఉంచాలి. అయితే తక్కువ ధరకు వచ్చే స్థలం కోసం, ఇదే అదునుగా భూ అక్రమ కేటు గాళ్ళు, లక్షలు రూపాయలు సంపాదనే ధ్యేయంగా సక్రమమైన స్థలానికి బేర, సారాలు కొనసాగించి, రెవిన్యూ, రిజిస్టర్ శాఖలను కింద స్థాయి అధికారు లను ఎంతో కొంత డబ్బులు ఆశ చూపి ఆక్రమా ర్కులా దారిలోకి తెచ్చుకుంటున్నారు! ఇదిసరిపో దని ఇంకా చోట,మోట రాజకీయ నాయకులు అధికారం అండ, దండలతో పూర్తిగా అక్రమంగా నిర్మాణనానికి రూట్ క్లియర్ చేసుకొని, ఎటువంటి కేసులను లెక్కచేయక పోవడం, ఫిర్యాదు దారుల పిటిషన్ మేరకు, హై కోర్టు 2022 నవంబర్ 22న ఉత్తర్వులుజారీ చేసిన కుడా లెక్కచేయకుండా, అధి కారులు కనీసం చర్యలు చేపట్టలేదన్నారు, ఎవ్వరి హావ, భావాలతో పనిలేకుండా వారు చాప కింద నీరుల వారికీ కావాల్సిన పని చేసుకుంటున్నారు! ఇది ఆలా ఉండగా సకాలంలో విధులు నిర్వ హించవలసిన సదరు అధికారులు నీలా మేషలు లెక్కించడం గమనార్హం! ఇప్పటికైనా రెవిన్యూ ఆర్.డీ.ఓ, మండల మేజిస్ట్రేట్, పోలీస్ శాఖ, జీ.వి. యమ్.సీ, జోనల్ కమిషనర్ తగు విచారణ జరిపి, ఈ లేఅవుట్ ను సందర్శించి, లేఅవుట్ లో స్కూల్ జోన్ గా నమోదై ఉన్న, ఈ స్థలములో దొడ్డి దారిలో అనుమతులు పొందిన సదరు వ్యక్తులు అక్రమ విధ్యుత్ సరఫరా పొంది, భవన నిర్మాణంను అను మతులు రద్దు చేసి, చట్ట పరమైన చర్యలు తీసుకోని భాదితులు, కొల్లి వెంకటరమణ, కొల్లి రమా దేవి కాలనీ వాసులకు తగు న్యాయం చేస్తారని, దేశపా త్రునిపాలెం గ్రామంలో పాత్రకేయ సమావేశంలో పాల్గొన్న గ్రామ పెద్దలు, 79వ వార్డ్ జనసేన పార్టీ అధ్యక్షులు పిళ్ళా శివకృష్ణ, 79వ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మచ్చ శివ కుమార్, జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు తెలుగు యువత సెక్రటరీ, కర్ణం అప్పారావు, జనసేన నాయకులు, లక్కరాజు వాసు, మాజీ సర్పంచ్ అమరపిన్ని జోగి నాయుడు, సి.ఐ.టి. యు నాయకులు,వి.వి.రమణ, జనసేన వీర మహిళ జ్యోతి, గ్రామ పెద్దలు కొల్లి రమాదేవి, శనివాడ ప్రసాద్, మోటూరి రామలక్ష్మి, వై.ఈశ్వరమ్మ ఇతర గ్రామస్తులు మరియు లే అవుట్ వాసులు కూడా అధి కారులను సత్వరంగా సదరు అక్రమదారుల పైన న్యాయ, చట్ట పరమైన చర్యలకు ఉపక్రమిస్తారని, ఈ అక్రమ స్థల కొనుగోలు, భవన నిర్మాణం తెర వెనుక అధికారులను బయట పెట్టాలని, గ్రామస్తులు కోరు తున్నారు, లేఅవుట్ కాలనీ వాసులకు, సత్వరం న్యాయం చేస్తారని గ్రామస్తులు ఆశిస్తున్నారు!





# వైభవంగా ఆలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా ప్రమాణ స్వీకార మహోత్సవం

**జమ్మికుంట,మే 01(ప్రజాక్షేత్రం):**ఆలయ న్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ 137ఏ 137బి జిల్లాల 11వ క్యాబినెట్ ప్రమాణ స్వీకార మహోత్సవం కరీంనగర్ జ్యోతినగర్‌లోని మిత్రా బ్యాంకెట్ హాల్‌లో గురువారం ఘనంగా నిర్వహించబడిం ది.ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా పలువురు ప్రముఖులు,క్లబ్ సభ్యులు భారీగా హాజరయ్యా రు.ఈ మహోత్సవానికి ప్రముఖ అతిథిగా హాజరైన డా. బి. తిరుపతి రాజు,నూతన జిల్లా గవర్నర్ల ప్రమాణ స్వీకారాన్ని ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఇంజినీర్ డా.బాల గంగాధర శాస్త్రి డా.ఎలగందుల శ్రీనివాస్ వాసుదేవ హాస్పిటల్ వారు సమర్థవంతంగా నిర్వహించారు.నూతన జిల్లా గవర్నర్లుగా బాధ్యతలు స్వీకరించినవారు డా. పొలు సత్యనారాయణ 137బి జిల్లాచెర్మల వెంకటేశ్వర్లు 137ఏజిల్లాప్రత్యేక అతిథులుగా పసుల సతీష్ కుమార్, ఇంజనిరు కోలా అన్నా రెడ్డి, బొజ్జ మధుసూదన్,డా. ద్యావల వేణు కుమార్,మోర అంజయ్య తదితరులు.,గౌరవ అతిథులుగా సన్మానం పొందినవారు: లింగ మూర్తి ఎల్‌ఎంఎఫ్, మమిడి ఎశ్వరయ్య, ఇంజి నీర్‌ఈదా కుమారస్వామి, నంగారి కృష్ణమోహ న్, భూపతి శంకర్ తదితరులు202526సం వత్సరానికి డిజి బృందాలు:137ఏజిల్లా డిస్ట్రిక్ట్ గవర్నర్ డిజిచెర్మల వెంకటేశ్వర్లు,వైస్ డిజి1 వీడిజి1కొంజర్ల మహేష్ వైస్ డిజి2 వీడిజి2ఎస్ ఎల్ వి ప్రసాద్ డిస్టిక్ ట్రెజరర్ సుధాకర్ జనరల్ సెక్రెటరీ పుల్లాల శ్యామ్ డిస్ట్రిక్ట్ పిఆర్ఓ ముసుకుల విద్యాసాగర్.రెడ్డి .137బి జిల్లా:డిస్ట్రిక్ట్ గవర్నర్ డిజి డా. పొలు సత్యనారాయణ,వైస్ డిజివీడిజిబుస్స శ్రీనివాస్, అశోక్ సామ్రాట్‌ఆనంద్ కుమార్ పండుగ నాగరాజు సోమరాపు వెంకన్న , వేణు ,రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం వీ సర్వ్‌హ్యాపీ టు సర్వ్ అనే నినాదంతో నిర్వహిం చబడింది. రెండు జిల్లాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొనడం ద్వారా ఈ మహోత్సవాన్ని విజయ వంతంగా ముగించారు.












# ఏ.వీ కళాశాలలో 57 వ వార్షికోత్సవ కోలాహలం

**హైదరాబాద్ మే 01(ప్రజాక్షేత్రం):**నగరంలో అత్యంత ప్రసిద్ధి చెందిన ఏ.వి కళాశాలలో 57 వ వా ర్షికోత్సవ ఉత్సవాలు అత్యంత అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు గాను ముఖ్య అతిథిగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ. వి .ఎల్. వి ఎస్ .ఎస్ .సుబ్బారావు హాజరయ్యారు. కళాశాల సెక్రెటరీ అచ్యుత ప్రసాద్ రెడ్డి ఈ కార్యక్ర మానికి సభాధ్యక్షత వహించారు. కళాశాల ప్రిన్సిపా ల్ డా. సి.హెచ్ రాజలింగం మాట్లాడుతూ తెలంగాణ లో బడుగు, బలహీన వర్గాల కోసం ఆనాడు కోత్వాల్ రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి, సురవరం ప్రతా పరెడ్డి, మాడపాటి హనుమంతరావు, కొండ వెంకట రంగారెడ్డి ఆధ్వర్యంలో 1944వ సంవత్సరంలో ఆంధ్ర విద్యాలయ సంఘాన్ని స్థాపించారు. ఆంధ్ర విద్యాలయ పాఠశాల గా ప్రారంభమై ఇక్కడే ఇంట ర్మీడియట్ స్థాయి వరకు విద్యను కొనసాగించడం జరిగింది. తెలంగాణలోని తొట్ట తొలీ బాలుర పాఠ శాలగా కట్టల మండి ఆంధ్ర విద్యాలయ పాఠశాల నిలిచింది. ఇది అనతి కాలంలోనే వటుడింతై అన్న ట్టు 1968 వ సంవత్సరంలో డిగ్రీ కళాశాలగా తద నంతరం పీజీ కళాశాలగా ఇదే ప్రాంగణంలో లా కళాశాల కూడా వెలసింది. ఆనాటి నిజాం నవాబు, ప్రోత్సాహం తో ఈ విద్యాలయాన్ని నేలకొల్పారు. ఈ మధ్యకాలంలోనే విద్యారంగంలో విప్లవాత్మక మైన మార్పులు సంభవించాయి. నూతన జాతీయ విద్యా విధానం 2020 లాంటి వాటన్నింటిని మా కళాశాల పునికి పుచ్చుకొని జాతికి ఆణిముత్యాలు లాంటి విద్యార్థులను మేము అందిస్తున్నాము. ఎన్. సి.సి ఎన్.ఎస్.ఎస్, స్పోర్ట్స్, సామాజిక సేవ రంగాల్లో మా విద్యార్థులు దేశంలోనే ముందు వరుసలోనే ఉన్నారు. మేం ఎల్లప్పుడు మా పూర్వ విద్యార్థులు సాధించిన ప్రగతి గురించి మా పిల్లలలో ఆత్మస్థైర్యా న్ని నింపుతుంటాము. నికత్ జరీన్ కావచ్చు, గగన్ నారంగ్, పుల్లెల గోపీచంద్, రేవంత్ రెడ్డి, నాదెండ్ల భాస్కరరావు లాంటి ఉద్దండులు మా కళాశాల నుండి వెళ్లిన ఆణిముత్యాలు అని చెప్పుకోవడానికి గర్వపడుతున్నాం. మా విద్యార్థులు కూడా కళాశాల గత చరిత్రను చూసి గర్వపడుతూ ఉంటారూ ఇదే మా కళాశాలకు అతిపెద్ద విజయం ఈ స్ఫూర్తిని మేము కొనసాగిస్తూ ఉంటాం అంటూ మా కళాశాలలో 32 కోర్సులలో యూ.జీ డిగ్రీని 10 కోర్సులలో పి.జి డిగ్రీ ని మేం జాతికి అందిస్తున్నాం అంటూ ఆయన ముగించారు. తర్వాత ముఖ్య అతిథిగా హాజరైన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ. వి .ఎల్ .వి .ఎస్. ఎస్ సుబ్బారావు మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం తన చిన్నతనంలో ఇదే ఆంధ్ర విద్యాలయ ప్రాంగణంలో నేను ఆడుకునే వాడినని ఆయన తన బాల్య జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నాడు. ఆ తర్వాత విద్యార్థిని, విద్యార్థులకు డీ.జే చప్పుడులకు పదాలు, పెదాలు కలుపుతూ కరాల నృత్యం చేశారు. ఇట్టి కార్యక్రమానికి వాక్యత గా వ్యవహరించినది ఇంగ్లీష్ విభాగానికి చెందిన సునీత పెర్సిస్, ఈ కా ర్యక్రమంలో మట్టా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, వార్షికోత్సవ కన్వీనర్ రమేష్ యాదవ్, కళాశాల కరస్పాండెంట్ గౌతమి, సెక్రటరీ అచ్యుత ప్రసాద్ రెడ్డి, కళాశాల ప్రి న్సిపాల్ డా. సి.హెచ్ రాజలింగం గారు, ఎన్.ఎస్.ఎస్ విభాగాధిపతులు డా. అంజయ్య, వినయ్ ఎన్. సి. సి విభాగాధిపతి పవన్ కుమార్ రెడ్డి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్, డా. ప్రకాష్, కల్చరల్ కమిటీ చైర్మన్ సంగీత రెడ్డి, వాణిజ్య శాస్త్ర శాఖ విభాగాధిపతి బుచ్చిరెడ్డి, వివిధ శాఖల విభాగాది పతులు, అధ్యాపకులు, ఎన్. ఎస్.ఎస్ వాలంటీర్స్, ఎన్.సి .సి క్యాడెట్లు, విద్యార్థిని విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్ర మాన్ని విజయవంతంగా ముగించారు. చివరన 57 వ వార్షికోత్సవ కన్వీనర్ మజ్జిగ రమేష్ యాదవ్ ఓట్ ఆఫ్ థాంక్స్ చెప్పడంతో ఈ కార్యక్రమం ముగిసింది.

# తాళ్లపల్లి లో మేడే ను పురస్కరించుకొని జెండావిష్కరణ

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే01(ప్రజాక్షేత్రం):**రం గారెడ్డి జిల్లా షాబాద్ మండల, పరిధిలోని తాళ్లపల్లి లో, గ్రామంలో 139, మేడే సందర్భంగా సిఐటియు షాబాద్ మండల ఉపాధ్యక్షులు గడ్డమీద లక్ష్మయ్య, అధ్యక్షతన, మేడే పండుగను, పురస్కరించుకొని జెండా ఎగరవేశారు అనంతరం ఆయన మాట్లాడు తూ కార్మికుల హక్కుల కోసం పోరాడి పనిచేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో గడ్డమీది నరసింహులు నాగని కుమార్, వెంకట య్య, సత్తయ్య, గణేష్, లింగమూర్తి, రాజు, ఆనంద్, మల్లయ్య, ప్రకాష్, నర్సింలు బాలు, మాణిక్యం, తది తరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వనపర్తికి త్వరలో ఈ ఎస్ ఐ ఆస్పత్రి

- కార్మికులను కడుపులో పెట్టి చూసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- వనపర్తి మున్సిపల్ కార్మికులను సన్మానించిన ఎమ్మెల్యే

**వనపర్తి మే 01(ప్రజాక్షేత్రం):**వనపర్తి నియోజ కవర్గ పరిధిలోని కార్మికులకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు త్వరలోనే వనపర్తి జిల్లా కేంద్రంలో ఈ ఎస్ ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయనున్నట్లు వన పర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మే డే...కార్మిక దినోత్సవ సందర్భంగా గురువారం వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మున్సిపల్ కార్మికులను శాలువాల తో సన్మానించారు ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో లక్షలాదిమందికి నిరంతరాయంగా సేవలందిస్తున్న మున్సిపల్ కా ర్మికుల సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. సిబ్బంది కొరత తీర్చేందుకు కొత్త నియమకాలను కొత్త చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ము న్సిపల్ చట్టం ప్రకారం కార్మికులకు అందించే ప్రతి బెనిఫిట్ ను అందేలా చూస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అనంతరం వనపర్తి పట్టణం బసవన్నగడ్డ లో లైట్ మోటార్ వెహికల్ అసోసియే షన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్మిక దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ఆటో యూనియన్, ట్రాక్టర్స్ యూనియన్, కార్మికులకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్, కార్యాలయ సిబ్బంది, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్ట పాకుల మహేష్, మాజీ కౌన్సిలర్లు, లైట్ మరియు హెవీ వెహికల్స్ సంఘం అధ్యక్షులు అయూబ్ ఖాన్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల కష్టాలను తీర్చి ఆదుకున్న నిరంజన్ రెడ్డి

- కార్మికుల సంక్షేమమే పరమావధిగా సాగిన కె.సి.ఆర్ పాలన
- బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు



**వనపర్తి ప్రతినిధి మే 01(ప్రజాక్షేత్రం):**వనపర్తి నియోజకవర్గం లో కష్టాలలో ఉన్న కార్మికులను ఆదుకొని వారి కష్టాలను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తీర్చి ఆదుకున్నాడని బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షు లు, గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడులు అన్నారు. గురువారం మే డే సందర్భంగా జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ కుమార్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ బి.ఆర్.ఎస్ పార్టీ, నిరంజన్ రెడ్డి, రావుల చం ద్రశేఖర్ రెడ్డి అనుక్షణం కార్మిక సంక్షేమం కోసం తపించేవారని వారికి కమ్యూనిటీ హాల్స్, వ్యక్తిగత అవసరాలు తీర్చారని అందుకే అధికారం లేకపో యినా కార్మికులు అండగా నిలిచారని అన్నారు. రాబోవు కాలములో మళ్ళీ కె.సి.ఆర్, నిరంజన్ రెడ్డి అధికారంలోకి రావడం ఖాయమని కార్మికుల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు పరుస్తా మని హామీ ఇచ్చారు. పట్టణములో బి.ఆర్.యస్ కార్మిక విభాగాలు అయిన హమాలీ, ఆటో, తోపుడు బండ్ల, చాటకూలి, దడవాయి, మత్సకార్మిక, నా యిబ్రహ్మణ, ఆర్.టి.సి కార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేశాయి. ఈ సందర్భంగా అన్ని కార్మిక సంఘాల అధ్యక్ష, కార్యదర్శులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ఉంగ్లం తిరుమల్, పరంజ్యోతి, జాత్రు నాయక్, బండారు.కృష్ణ, డ్యానియల్, ఇమ్రాన్, సూర్యవంశం. గిరి, జోహెబ్ హుస్సేన్, సయ్యద్. జెమీల్, నందిమ ల్ల. రమేష్, సునీల్ వాల్మీకి, ఎ. కే.పాషా, హారిఫ్, జె. శ్రీనివాసులు, పెద్ద ముక్కల రవి, నీలస్వామి, కార్మిక సంఘాల నాయకులు రాములు, చంద్రయ్య,బోలె మోని.కృష్ణయ్య, అశ్విని కుమార్, రాములు, యాద య్య,తదితరులు పాల్గొన్నారు.

# దబ్బిరిపేట లో ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలు.

**ఖానాపూర్,మే01(ప్రజాక్షేత్రం)**ఖానాపురం మండల పరిధిలోని దబ్బిరిపేట గ్రామంలో మేడే జెండా ఎగరవేయడం జరిగినది. అనంతరం మేడే ప్రతి సంవత్సరం 1 వ తేదీన ప్రపంచవ్యా ప్తంగా జరుపుకుంటారు దీని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం గా పరిగణిస్తారు ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం జరిగిన పోరాటాలను గుర్తు చేసుకునే గొప్ప పండుగ రోజు మే డే కార్మికులు రోజు ఎనిమిది గంటలు పని సమయం కోసం పోరాడారు అలా పోరాడే క్రమంలో కార్మికుల ఉద్యమాన్ని జీర్ణించుకోలేని సామ్రాజ్యవాదులు శ్రమ దోపిడీదారులు ఉద్యమి స్తున్న కార్మికుల పైన తూటాల వర్షం కురిపించి ఎంతోమంది కార్మికులను పట్టణ పెట్టుకున్నారు తూటాల దెబ్బతిని రక్తపు మడుగులో నేలరాలిన కార్మికుల రక్తంలో తడిచిన చొక్కా తీసుకుని ఉద్యమించారన్నారూ.ఈ కార్యక్రమంలో టక్టర్ సంఘం అధ్యక్షుడు రాయల చైతన్య, హమాలి సంఘం అధ్యక్షులు బోల మధుకర్,మేస్త్రి సంఘం అధ్యక్షులు సిద్దమైన పాపయ్య,ధనస సురేష్ కుమార్,పుల్లయ్య,అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# శంకర్ పల్లి పట్టణ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మే డే

**శంకర్ పల్లి మే 01(ప్రజాక్షేత్రం):**పట్టణ కేంద్రంలో సిఐటియు శంకర్ పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం ఘనంగా జరిగింది. మేడే సందర్భంగా సిఐటియు జెండాను వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మల్లేష్ ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంగన్వాడీ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు రాధా హాజరై కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులందరూ మే డే స్ఫూర్తితో వారి హక్కుల కోసం పోరాటం నిర్వహించాలని అన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని కారల్ మార్క్స్ చెప్పిన సిద్ధాంతం ప్రకారం ఎర్రజెండా సిఐటియు పనిచేస్తుందని శంకర్ పల్లి పట్టణ కేంద్రంలో మున్సిపల్ కార్మికుల సమస్యల పై సిఐటియు సమరశీల పోరాటాలు నిర్వహించిం దని వారి వేతనాల పెంపు కోసం అనేక పోరాటాలు సిఐటియూ ఆధ్వర్యంలో చేశామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా అనేక చట్టాలు తీసుకు వస్తున్నారని కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చారని ఇది కార్మికులను బానిసత్వంలో కి నెట్టేలా చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు బిసోల్ల రమేష్, ఉపాధ్యక్షులు సత్యం మోహన్ కృష్ణ సహాయ కా ర్యదర్శులు శ్రీకాంత్ లక్ష్మి మున్సిపల్ కార్మికులు అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులందరూ ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాటం చేయాలి

- ప్రపంచ కార్మికులారా ఏకంకండి
- పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప
- ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి



**చేవెళ్ల మే 01(ప్రజాక్షేత్రం):** చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో కేంద్రంలో 139వ మే డే ను పురస్కరించుకొని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన ఏఐటియుసి జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు జిల్లా అధ్యక్షులు కే రామస్వామి హాజరై ఏఐటియుసి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 గంటల పని దినాలను సాధించుకున్న రోజే మేడే అని మేడే ఆవిర్భ వించి 139 సంవత్సరాలు అవుతుందని అమెరికా దేశంలోని చికాగో నగరంలో పారిశ్రామిక వాడలో 18వ శతాబ్దంలో 16 గంటల పని దినాలు 24 గంటల దినాలు అమలులో ఉండేవి అని కార్మికులు వెట్టిచాకిరి కి విముక్తి లభించాలని కార్మికులందరూ సంఘటితమై 8 గంటలు పనికి కేటాయించాలని ఎనిమిది గంటలు వినోదానికి కేటాయించాలని 8 గంటలు విశ్రాంతికి కేటాయించాలని ఎనిమిది గంటల పని దినాల కోసం కార్మిక వర్గం యాజమాన్యాలతో వీ రోచితంగా పోరాడి సాధించుకున్న రోజు అని అంతర్జాతీయ కార్మిక దినోత్సవమని తెలిపారు ఈరోజు మన దేశంలో ఉన్న పాలక పక్షాలు సాధించుకున్న ఎనిమిది గంటల స్థానంలో 12 గంటలు కార్మికులు పనిచేయాలని చట్టాలను తీసుకురావడం చాలా బాధాకరం అని కేంద్రంలో మోడీ వచ్చిన తర్వాత కార్మికులపై కార్మిక వర్గంపై రైతులపై దాడి మొదలు పెట్టాడని పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను పెట్టుబడిదారీ వర్గానికి కొమ్ము కాస్తూ నాలుగు కోడు లుగా చేసి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మే డే ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి కార్మికుడు ఐక్యమత్యంగా ఉండి సంఘటితంగా పోరాటాలు చేసి కార్మికుల హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉంది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు డప్పు శివయ్య కౌన్సిల్ సభ్యులు వడ్ల మంజుల మీనాక్షి శివ బిఓసి జిల్లా కార్యవర్గ సభ్యులు జే శ్రీనివాస్, రామచందర్, మండల పార్టీ సహాయ కార్యదర్శి ఎం డి మక్బూల్, గీత, పరిమళ సంఘం మండల కార్యదర్శి కృష్ణగౌడ్ నియోజకవర్గం ఏఐటీయూసీ బాధ్యులు డాక్టర్ శౌరీలు పార్టీ సీన్లు ప్రజాసంఘాల నాయకులు కార్మికులు ఇంద్రారెడ్డి, మాధవరెడ్డి, నర్సింలు, శేఖర్, శ్రీకాంత్, కృష్ణ, శ్రీను, పురుషోత్తం, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



## మే డే స్ఫూర్తితో ఎనిమిది గంటల పని విధానాన్ని కాపాడుకుందాం

**మాక్లూర్,మే 01(ప్రజాక్షేత్రం):** ప్రపంచ కార్మిక వర్గ పోరాట దినం మేడే సందర్భంగా మాక్లూర్ మండలం ఒడేట్టి పల్లి గ్రామంలో అమాలి కార్మికులతో ఎర్రజెండాను ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దుడ్డు గంగాధర్ ఎగురవేశారు. అనంతరం దుడ్డు గంగాధర్ మాట్లాడుతూ... ఒక 139వ సంవత్సరం క్రితం అమెరికా దేశంలోని చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం వేలాదిమంది కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించారని అన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను అక్కడి ప్రభుత్వం పరిష్కరించకుండా కార్మికులపై కాల్పులు జరిపి వారి ప్రాణాలను తీసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎంత అనిచివేసిన నువ్వెత్తిన కార్మిక పోరాటాలు ఇంకా ఉధృతం అయినాయని గుర్తు చేశారు. కార్మిక పోరాటాల వల్ల ప్రభుత్వం 8 గంటల పని దినం తో పాటు ఇతర సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు.కార్మిక రక్తపు మడుగులో నుంచి పుట్టిందే ఎర్రజెండాని కార్మిక వర్గ పోరాటంగా ప్రపంచవ్యాప్తంగా ఎర్ర జెండా ఎగురవేస్తామని అన్నారు.



## పోలీసులకు నో ట్రాఫిక్ రూల్స్..

**హైదరాబాద్ మే 01(ప్రజాక్షేత్రం):** సామాన్య వాహనదారుడు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడి చల్లాన్ లు పెండింగ్ లో ఉంటే ట్రాఫిక్ పోలీసులు చేసే హడావిడి, హంగామా, వారి మాటలు, వారి ప్రవర్తన ఏలా ఉంటుంది. ఆ చల్లాన్ లను కట్టే వరకు వాహనం వదలకపోవడంతో పాటు కొన్ని సందర్భాల్లో వాహనాన్ని జప్తు చేస్తామంటూ ట్రాఫిక్ పోలీసులు భయపెట్టే మాటలు వణికించేస్తాయి. అలా ట్రాఫిక్ రూల్స్ ను కచ్చితంగా అమలు చేస్తున్నామంటూ చెప్పే అధికారులు ,సిబ్బంది సామాన్యులకు ఉల్లంఘనలను చూపించి చెమటలు పట్టించేస్తారు. ఇలాంటి దృశ్యాలతో పాటు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ పోలీసులు చేస్తున్న ఉల్లంఘనలు, రాంగ్ పార్కింగ్ వంటి అంశాలను చూసిన ట్రాఫిక్ అవేర్ నెస్ అడ్వకేట్ లోకేందర్ సింగ్ ఆర్ టీఐ ద్వారా ప్రశ్నించిన సమాధానానికి షాకింగ్ జవాబు పోలీసుల నుంచి రాతపూర్వకంగా అందింది.

హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పోలీసు వాహనాలు ఉల్లంఘనల పై ఎన్ని చల్లాన్ లు పెండింగ్ తో ఉన్నాయని, వాటి రుసుము ఎంత ఉందని ప్రశ్నిస్తే ....ఆర్ టిఐ యాక్ట్ కింద పోలీసు అధికారులు ఇచ్చిన సమాచారం ప్రకారం...హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పోలీసు వాహనాల ఉల్లంఘనల పై జారీ చేసిన చల్లాన్ లలో దాదాపు 17,391 చల్లాన్ పెండింగ్ లో ఉన్నాయి. 68.67 లక్ష రూపాయాలను చల్లాన్ ల రూపంలో చెల్లించాల్సి ఉన్నట్లు అధికారులు స్పష్టం చేశారు. పాదర్శకంగా, జవాబుదారీతనంగా ఉండాల్సిన పోలీసులు వారి పెండింగ్ చల్లాన్ లపై ఏలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం సామాన్య ప్రజల పై వారి అధికార పెత్తనాన్ని చూపించడం కరెక్ట్ కాదని ట్రాఫిక్ అవేర్ నస్ అడ్వకేట్ లోకేందర్ సింగ్ అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని నిరంతరం ప్రజలను అప్రమత్తం చేసే ట్రాఫిక్ పోలీసులు ముందుగా ఉల్లంఘనలు చేయకుండా, పెండింగ్ చలాన్ లను చెల్లించి వారు ఆదర్శంగా ఉండాలని లోకేందర్ సింగ్ స్పష్టం చేశారు.

## బంగారం కోసం కన్నతల్లిని అడవిలో వదిలేసిన కసాయి కూతురు..

- జగిత్యాల జిల్లాలో దారుణం
- తల్లిని అడవిలోకి తీసుకెళ్లి నగలు లాక్కుని వెళ్లిపోయిన వైనం
- రెండు రోజుల పాటు అడవిలో వృద్ధురాలు అగచాట్ల
- స్థానికుల సమాచారంతో వృద్ధురాలిని రక్షించిన అధికారులు



**జగిత్యాల మే 01(ప్రజాక్షేత్రం):** కన్నతల్లి ఒంటి మీద ఉన్న బంగారం కోసం ఓ కూతురు అమానవీయంగా ప్రవర్తించింది. తనకు జన్మనిచ్చి, పెంచి పెద్ద చేసిన తల్లిని నిర్ధయగా అడవిలో వదిలేసింది. వృద్ధురాలనే కనికరం కూడా లేకుండా నగలు లాక్కుని వెళ్లిపోయింది. ఎక్కడున్నానో, ఎటు వెళ్లాలో తెలియక రెండు రోజుల పాటు ఆ వృద్ధురాలు అడవిలో తిరుగుతూ చివరకు సొమ్మసిల్లి పడిపోయింది. జగిత్యాల జిల్లాలో చోటుచేసుకుందీ దారుణ సంఘటన. శ్రీరాములపల్లె గ్రామస్థులు, అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇస్లాంపూర్ వీధిలో బుధవ్వ అనే వృద్ధురాలు తన కూతురు ఈశ్వరితో కలిసి ఉంటోంది. తల్లి బుధవ్వ ఒంటిపై ఉన్న నగలను చేజిక్కించుకోవడం కోసం ఈశ్వరి దారుణమైన చర్యకు పాల్పడింది. రెండు రోజుల క్రితం బుధవ్వను గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లె శివార్లలోని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లింది. ఆపై బుధవ్వ ఒంటిపై ఉన్న బంగారు నగలు తీసుకుని తల్లిని వదిలేసి వెళ్లిపోయింది. ఇప్పుడే వస్తానని చెప్పి వెళ్లిన కూతురు ఎంతకూ రాకపోవడంతో బుధవ్వ కంగారు పడింది. తాను ఎక్కడున్నానో, ఎటు వెళ్లాలో తెలియక ఆందోళనతో అటూఇటూ తిరిగింది. రెండు రోజుల పాటు తిండి లేక, తాగడానికి నీరు లేక అడవిలోనే ఉండిపోయింది. చివరకు నీరసించి ఒక చోట సొమ్మసిల్లి పడిపోయింది. అటుగా వెళ్లిన యువకులు బుధవ్వను గమనించి ప్రభుత్వ అధికారులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే అక్కడికి చేరుకున్న జిల్లా అధికారులు బుధవ్వను ఆసుపత్రికి తరలించారు. వైద్య చికిత్సతో కోలుకున్న బుధవ్వ తన కూతురు చేసిన పనిని అధికారులకు వివరించింది. ఈ దారుణం తెలుసుకున్న గ్రామస్థులు.. బుధవ్వ కూతురు ఈశ్వరికి తగిన బుద్ధిచెప్పాలని కోరుతున్నారు.



## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వడగళ్ల వర్షం ఎటుచూసినా మంచుగడ్డలే!

**-నగరంలో పలు ప్రాంతాల్లో వర్షా లు**

**హైదరాబాద్ మే 01(ప్రజాక్షేత్రం):** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. రాజేంద్రనగర్, బండ్లగూడ జాగీర్, హైదర్‌షాకోట్, బహదూర్‌పురా, ఫలక్‌నుమా, చాంద్రాయణగుట్ట, బార్కస్, షాలిబండ, సుల్తాన్‌బజార్, నాంపల్లి, అబిడ్స్ ప్రాంతాల్లో వర్షపు జల్లులు కురిశాయి. అప్పటి వరకు వేసవి ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలకు వానచినుకులు పలకరించాయి. దీంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. తీవ్ర ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలకు కాస్తంత ఉపశమనం లభించింది.

**పలు ప్రాంతాల్లో వడగళ్ల వాన**

బషీర్‌బాగ్, లిబర్టీ, నారాయణగూడ, హిమాయత్‌నగర్‌లో కూడా వర్షం పడింది. హైదరాబాద్ నగర శివారు రాజేంద్రనగర్ బండ్లగూడ జాగీర్, హైదర్ షాకోట్ ప్రాంతాలలో ఒక్కసారిగా వర్షంతో పాటు వడగళ్లు పడడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. రోడ్డుపై ఎటు చూసినా మంచు గడ్డలు కనిపించాయి. కూకట్‌పల్లి ప్రాంతంలోని నిజాంపేట్, ప్రగతి నగర్, బాచుపల్లి, కేపీహెచ్‌బీ, హైదర్‌నగర్, మూసాపేట్ ప్రాంతాల్లో చిరుజల్లులు కురిశాయి. ఒక్కసారిగా వర్షం పడే సరికి వాహన దారులు, పాదచారులు కొద్దిసేపు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా 139 వ మే డే ఉత్సవాలు

- కార్మికుల హక్కుల కోసం పోరాటాలే స్ఫూర్తిగా తీసుకోవాల
- సిఐటియు జిల్లా కార్మిక నాయకులు చెల్పురి రాము



**జమ్మికుంట,మే 01(ప్రజాక్షేత్రం):** ఇల్లందకుంట ప్రపంచ కార్మిక దినోత్సవ మేడే ఉత్సవాలను సిఐటియు కార్మిక విభాగం ఇల్లందకుంట మండల కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు అనుబంధ సంఘాలైన హమాలి కార్మిక సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం, గ్రామపంచాయతీ కార్మిక సంఘం,వ్యవసాయ కార్మిక సంఘాల,ఆధ్వర్యంలో మల్యాల,శ్రీరాములపల్లి, వంతడుపుల,ఇల్లందకుంట గ్రామాల్లో మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు చెల్పూరీ రాము మాట్లాడుతూ ప్రపంచ కార్మికులను ఏకం చేసే దిశగా 19వ శతాబ్దంలో 1886 సంవత్సరంలో అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని విధానం ఉండాలని జరిగిన సమ్మెలో అనేకమంది కార్మికులు పాల్గొనడం జరిగింది.ఈ సమ్మెలో పాల్గొన్న కార్మికులపై అమెరికా ప్రభుత్వం కాల్పులు జరిపి అనేకమంది కార్మికులను తూటాలతో చంపడం జరిగింది వారి స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా కార్మికుల సమస్యలపై మే 1న మేడే ఉత్సవాలు జరుపుకోవడం జరుగుతుంది అని అన్నారు.

భారతదేశంలో కూడా లక్షలాది మంది కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్న కూడా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తూ బడా కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతూ కార్మికుల పొట్ట కొట్టడం జరుగుతుంది అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నామన్నారు. దేశంలో కార్మికుల కోసం భారత రాజ్యాంగం 44 కార్మిక చట్టాలను కేటాయిస్తే ఈమధ్య కాలంలో 2014 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం 44 కార్మికుల చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లు గా చేయడం జరిగింది. దీంతో పాటు దేశంలో కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కార్పొరేట్ సంస్థలైన ఆదాని,అంబానీలకు వత్తాసు పలుకుతూ కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.ప్రపంచ కార్మికుల స్ఫూర్తితో కార్మికుల కార్మికుల హక్కుల కోసం పోరాడాలని పిలుపునివ్వడం జరిగింది. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గ వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా మే 20 తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేసి హక్కుల కోసం పోరాటం చేయాలి అని పిలుపు నిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమాలలో రైతు సంఘం మండల సహాయ కారదర్శి తిప్పరపోయిన శ్రీకాంత్, సంతోష్,వ్యవసాయ కార్మిక సంఘం,నాయకులు రమేష్, గురుకుంట్ల కట్ట స్వామి, రాజేందర్,భవన నిర్మాణ కార్మిక సంఘం జమ్మకం వెంకన్న,రావుల ఎల్లయ్య, సారయ్య,శ్రీనివాస్,రవి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి కొత్తూరు మల్లయ్య, రాజు,సంపత్,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నింగి నేల ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి స్మారక అవార్డు ప్రధానోత్సవం


- తెలంగాణ వేగుచుక్క శ్రీకాంతా చారి:ఎమ్మెల్సీ మధుసూదనాచారి
- 90 మంది ఉద్యమకారులకు అవార్డుల ప్రధానం
- శ్రీకాంతాచారి మాతృమూర్తి శంకరమ్మ కు సన్మానం




**కుత్బుల్లాపూర్,మే 01(ప్రజాక్షేత్రం):** తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ప్రాణాన్ని సైతం అగ్నికి ఆహుతి చేసి తెలంగాణ ఉద్యమానికి అగ్గిరాజేసిన తెలంగాణ తొలి అమరవీరుడు శ్రీకాంతాచారి అని,అతని త్యాగం వెలకట్టలేనిదని అతని త్యాగ ఫలితమే నేడు మన తెలంగాణ అని శాసనమండలి సభ్యులు మధుసూదనాచారి అన్నారు.మల్లారెడ్డి గార్డెన్ లో జరిగిన శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక వహించిన విశ్వకర్మ ముద్దుబిడ్డ శ్రీకాంతాచారి అతడు మా జాతి రత్నం అని కొనియాడారు,ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన నింగి నేల మేము సైతం సభ్యులను ఆయన పేరుపేరునా అభినందించారు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస గౌడ్ మాట్లాడుతూ శ్రీకాంత్ చారి పేరున ఏదైనా ఒక స్మృతి వనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇంత గొప్ప కార్యం హైదరాబాదులోనే కాకుండా దేశ రాజధాని అయిన ఢిల్లీలో జరిగేలా చూస్తానని ఆయన మాట ఇచ్చారు, శ్రీకాంతాచారి మాతృమూర్తి శంకరమ్మ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకాంతాచారి కి మా కుటుంబానికి చేసింది చాలా తక్కువ అని హైదరాబాదులో ఎల్బీనగర్ ప్రాంతంలో నిర్మిస్తున్న హాస్పిటల్ కు శ్రీకాంత్ చారి పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు, విశ్వకర్మ మను మయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణమాచారి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విశ్వకర్మలది ప్రముఖ పాత్ర అని శ్రీకాంతాచారి మారోజు వీరన్న తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమ ఉస్మానియా యూనివర్సిటీ ముద్దుబిడ్డ దరువు అంజన్న లాంటివాళ్ళు ఎందరో తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపారని అన్నారు.నింగి నేల మేము సైతం సలహాదారులు ఉద్యమ నేత దరువు అంజన్న మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి సంవత్సరం శ్రీకాంతాచారి జయంతి,వర్ధంతులను అధికారికంగా జరపాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సందర్భంగా తెలంగాణ నలుమూలల నుండి విచ్చేసిన తెలంగాణ ఉద్యమంలో వీరోచితమైన పోరాట పటిమ చూపి జైలు పాలై కేసులు పెట్టుకొని ప్రభుత్వం నుండి ఎటువంటి ఆదరణకు నోసుకోలేని అసలు సిసలైన ఉద్యమకారులను నింగి నేల మేము సైతం శ్రీకాంతా చారి మెమోరియల్ అవార్డును 90 మంది ఉద్యమకారులకు ఇచ్చి ఘనంగా సత్కరించారు,

ఈ కార్యక్రమంలో రాళ్ల బండి విష్ణు పుల్లోజు అశోక్ చారి వీరాచారి సంగీత దర్శకులు విష్ణు కిషోర్ సినిమా హీరో రఫీ రోషం బాలు,గుండ్రాతి శారద నింగి నేల మేము సైతం గౌరవ అధ్యక్షులు యాదగిరి ప్రసన్న కుమారస్వామి రోహిణి అనురాధ గౌడ్ శివారెడ్డి ఇందిరా సతీష్ దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**వలిగొండ,మే 01(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని ఆరూరి గ్రామానికి చెందిన జనుకల ప్రశాంతి ఇటీవల అనారోగ్యముతో ఆసుపత్రిలో చికిత్స పొందగా,వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో విడుదలైన 56వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం రోజున అరూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్ బాధితులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పోలపాక చెమ్మయ్య, దామెర అంజయ్య,జినుకల మల్లేశ,కసిరిపోయిన వెంకటేష్,సంజీవ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ డాక్టర్ పట్టా పొందిన అరుణ్ కుమార్

**అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం**



**జమ్మికుంట,మే 01 (ప్రజాక్షేత్రం):** హుజురాబాద్ మండల పరిధిలోని తుమ్మనపల్లి గ్రామ ముద్దు బిడ్డ మొట్ట మొదటి ఎంబిబిఎస్ డాక్టర్ పట్ట భద్రుడు నిరూపేద కుటుంబానికి చెందిన మిడిదొడ్డి లింగయ్య పుష్ప రెండవ కుమారుడు మిడిదొడ్డి అరుణ్ కుమార్ ఎంబీబీఎస్ డాక్టర్ పట్టా పొందిన సందర్భంగా తుమ్మనపల్లి అంబేద్కర్ యూత్ వారు ఘణంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు మిడిదొడ్డి రమేష్ అంబేద్కర్ యూత్ అధ్యక్షులు మిడిదొడ్డి రాజు అంబేద్కర్ సంఘం నాయకులు మిడిదొడ్డి సురేష్ ఎం ఐ ఎల్ కె మిడిదొడ్డి విజయ్ మిడిదొడ్డి శ్రీనివాస్ రొంటాల సృజన్ కుమార్ మిడిదొడ్డి మహేందర్ మిడిదొడ్డి రాజేష్ మిడిదొడ్డి రాజు సుధాకర్ ఆరపెల్లి పవన్ మిడిదొడ్డి కొమురయ్య సురేష్ అరుణ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రాన్ని ఒత్తిడి చేయగలం.. కుల గణన నిర్ణయంతో రుజువు

- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్
- కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై హర్షం
- వ్యవవధిపై స్పష్టతకు డిమాండ్



**న్యూఢిల్లీ మే 01(ప్రజాక్షేత్రం):** తదుపరి జనాభా లెక్కల సందర్భంగా కుల గణన కూడా చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ బుధవారం హర్షం వ్యక్తం చేశారు. అయితే.. ఎప్పటిలోగా కుల గణను పూర్తి చేస్తారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర నిర్ణయం అనంతరం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. కుల గణన అనేది లోతైన సామాజిక సంస్కరణకు తొలి అడుగుగా ఆయన అభివర్ణించారు. ప్రజల నుంచి, రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగానే ప్రభుత్వం ఈ చర్య తీసుకోవాల్సి వచ్చిందని చెప్పారు. 'కేంద్ర ప్రభుత్వాన్ని మేం ఒత్తిడి చేయగలమని నిరూపించాం' అని ఆయన అన్నారు. కుల గణనను జరిపించి తీరుతామని తాము పార్లమెంటులోనే చెప్పామని గుర్తు చేశారు. రిజర్వేషన్లపై ప్రస్తుతం ఉన్న 50 శాతం పరిమితిని కూడా ఎత్తివేయాలని తాము చెప్పామని అన్నారు. నాలుగే కులాలు ఉన్నాయని ప్రధాని నరేంద్రమోదీ చెబుతుంటారని, ఏం జరిగిందో ఏమోకానీ.. 11 ఏళ్ల తర్వాత కుల గణనపై ప్రకటన చేశారని వ్యాఖ్యానించారు. రాబోయే కుల గణనకు తెలంగాణ నమూనాను ఎంచుకోవాలని రాహుల్ గాంధీ సూచించారు. కేంద్రానికి ఇది ఒక బ్లూప్రింట్ తరహాలో పనికొస్తుందని అన్నారు. బీహార్‌లోనూ కులగణన చేసినా.. తెలంగాణ నమూనాకు, బీహార్ నమూనాకు పూర్తి తేడాలు ఉన్నాయని చెప్పారు. కుల గణన చేయడమే కాకుండా.. ఓబీసీలు, దళితులు, ఆదివాసీలకు దేశంలో వారి నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రయివేటు విద్యాసంస్థల్లో రిజర్వేషన్లకు అనుమతించే రాజ్యాంగంలోని 15(5) వ అధికరణాన్ని అమలు చేయడం ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వానికి ఆయన సూచించారు. పహల్గామ్ ఘటనపై మాట్లాడుతూ.. '28 మందిని దారుణంగా చంపారు. దానికి బాధ్యులెవరో అందరికీ తెలిసిందే. బాధ్యులైనవారు తగిన మూల్యం తప్పకుండా చెల్లించుకోవాల్సిందే. ప్రధాన మంత్రి అందుకు పూనుకోవాలి. తీసుకునే చర్యలు చాలా స్పష్టంగా, బలంగా, ఎలాంటి గందరగోళం లేకుండా ఉండాలి. ప్రధాన మంత్రి తొందరపడకూడదు, సమయం వృధా చేయకూడదు, భారతదేశం ఈ రకమైన అర్థంలేని పనిని సహించబోదని చాలా స్పష్టంగా చెప్పాలి. కాబట్టి, ఆయన చర్య తీసుకోవాలి... ఆయన ఏ సమయంలోనైనా అవసరమని భావిస్తే ఆ సమయంలో చర్య తీసుకోవచ్చు కానీ ఆయన త్వరలోనే చర్య తీసుకోవాలి. ప్రధాని ఉదాసీనంగా వ్యవహరించకూడదు. సమయం అస్సలు వృధా చేయొద్దు. ఇటువంటి చెత్తను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని చాలా స్పష్టంగా చెప్పాలి. అందుకు ఆయన కార్యాచరణలోకి దిగాలి. ఎప్పుడు చేయాలనుకుంటున్నారో చేయండి కానీ.. త్వరగా చేయాలి' అని రాహుల్ గాంధీ చెప్పారు.



# ప్లాట్ల వివాదంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ - కోహెడలో ఉద్రిక్తత

- హయత్‌నగర్ కోహెడలో ఉద్రిక్తత
- ప్లాట్ల విషయంలో ఓనర్లపై దాడి చేసిన అక్రమదారుడు
- తలకు తీవ్ర గాయం, అదుపులోకి తీసుకున్న పోలీసులు

**హయత్ నగర్ మే 01(ప్రజాక్షేత్రం):** హయత్ నగర్ కోహెడలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గతంలో ప్లాట్ల ఓనర్ల ఫిర్యాదుతో హైడ్రా కూల్చివేతలు చేయగా, గురువారం తమ ప్లాట్ల వద్దకు వెళ్లిన ప్లాట్స్ ఓనర్స్‌పై గొడ్డలి, రాళ్లతో దాడికి దిగాడు ఫామ్‌హౌస్ యజమాని, అతని బంధువులు. దీంతో పలువురికి తలలు పగిలి గాయాలు అయ్యాయి. కోహెడ సర్వే నెంబర్ 951, 952లో ప్లాట్స్ ఓనర్స్‌కు ఫాంహౌస్ యాజమాన్యానికి మధ్య గత కొద్ది రోజులుగా వివాదం నడుస్తుంది. కోర్టు డిక్రీ ఆడార్‌తో ప్లాట్స్ క్లీన్ చేస్తుండగా ఫాంహౌస్ నిర్వాహకులు అడ్డుకున్నారు. ఆ భూమి తమదేనంటూ గొడవకు దిగారు. ప్లాట్స్ ఓనర్లపై గొడ్డలి, రాళ్లతో దాడి చేశారు. దీంతో బాధితులు పోలీసులకు సమాచారం అందించగా, హయత్‌నగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఫామ్ హౌస్ యజమానిని అదుపులోకి తీసుకున్నారు.



# ఘనంగా మేడే ఉత్సవాలు

**కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు**

**వలిగొండ,మే 01(ప్రజాక్షేత్రం):** కార్మికులు రోజుకు 12 నుంచి 16 గంటల పని విధానం వద్దని రోజుకు ఎనిమిది గంటల పని విధానం కావాలని,అమెరికాలోని చికాగో నగరంలో వేలాది మంది కార్మికులకు సమ్మె చేసి ఎనిమిది గంటల పని దినాన్ని పోరాడి సాధించుకున్న రోజు మే 1వ తేదీ అని,మేడే ఉత్సవాల్లో పాల్గొన్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు అన్నారు. ఆయన మాట్లాడుతూ కార్మికులు లేని అభివృద్ధి శూన్యం దేశాభివృద్ధికి కార్మికులే పట్టుకొమ్మలు అన్నారు.అనంతరం కార్మికులందరికీ గాజుల ఆంజనేయులు శుభాకాంక్షలు తెలిపారు.మేడేస్ఫూర్తితో హక్కుల నిలబెట్టుకోవడం కోసం ఐక్య పోరాటాలు చేయడమే మన ముందున్న కార్తవ్యం అన్నారు.మేడే అంటేనే అందరికీ గుర్తుకొచ్చేది ఎనిమిది గంటల పని దినం కోసం జరిగిన పోరాటమని అన్నారు.ఆనాటి కార్మిక త్యాగాలతో ఏర్పడిన మేడే స్ఫూర్తి తో నేడు దేశంలో కార్మికులంతా పోరాడాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మనోహర్, క్షవరవృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మల్లేశం,సి ఐ టి యు నాయకులు వీరయ్య,సిపిఎం వెంకన్న రజక వృత్తిదారుల సంఘం నాయకులు మల్లేశం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కోరపల్లి గ్రామ ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల భారీ అవకతవకలు

- అమలు కానీ హామీలు ఇచ్చిప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ సర్కార్
- ఎండీ సాజిద్ అలిపాష బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**జమ్మికుంట,మే 01(ప్రజాక్షేత్రం):** హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండల పరిధిలోని కోరపల్లి గ్రామ ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు ఫైనల్ లిస్ట్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భారీ అవకతవకలు చేశారన్నారు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సాజిద్ అలీఇ.ఇందిరమ్మ ఇళ్ల కమిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు తయారు చేసి మండల పరిషత్ అధికారి ఎంపీడీఓ కి ఇందిరమ్మ ఇళ్ల లిస్ట్ అందజేయడం జరిగిందన్నారు .ఈ లిస్ట్ పై ప్రజల నుండి వివిధ రకాలుగా బిన్న స్వరాలు అలాగే నిజమైన లబ్ధిదారులకు, ఇందిరమ్మ కమిటి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, నిజమైన న్యాయం చేయలేక పోయారన్నారు. అంతే కాకుండా అందినకాడికి ప్రజల వద్ద అడ్వాన్స్ ల రూపంలో వేల రూపాయలు దండుకున్నారన్నారు.మొత్తం కాంగ్రెస్ వాళ్ళకే తప్ప, ఏ ఒక్కరికి కూడా నిజమైన లబ్ధిదారులకు ఇవ్వలేకపోయారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాలు ఒక్క కాంగ్రెస్ నాయకులకేనా అని ప్రశ్నించారు.అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ సర్కార్ కు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు తగిన బుద్ధి చెబుతామని సాజిద్ అలీ ఆగ్రహం వ్యక్తం చేసారు.

## పీఎఫ్ సంఘము వారిచే నిర్మించబడిన
# పరిశుద్ధ మందిర ప్రతిష్ట

**ఏలూరు జిల్లా,మే 01 (ప్రజాక్షేత్రం):** పి ఈ ఎఫ్ సంఘము వారిచే నిర్మిచబడిన పరిశుద్ధ మందిర ప్రతిష్ట మహోత్సవమునకు హాజరైన శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి భక్తులనుద్దేశించి మాట్లాడి దేవుని దీవెనలు అందించారు. పాస్టర్ అందరూ కలసి కూటమి ప్రభుత్వం గురించి,మన శాసన సభ్యుల గురించి మరియు సంఘము అంతా కలసి ప్రార్ధన లు చేశారు. అనంతరం శాసన సభ్యుల వారిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు,కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.








# వాష్‌రూమ్‌లో 5 నిమిషాలు గడిపిన మహిళ.. రూ. 805 వసూలు చేసిన హోటల్ యజమాని

**నేషనల్ బ్యూరో మే 01(ప్రజాక్షేత్రం):** వాష్ రూమ్‌లో 5 నిమిషాలు గడిపితే రూ. 805 చెల్లించాలా..? అనే సందేహం మీకు రావొచ్చు. కానీ మీరు చదువుతున్నది అక్షరాల సత్యం. అత్యవసర పరిస్థితిలో వాష్‌రూమ్‌కు వెళ్లినందుకు ఓ హోటల్ యజమాని.. సదరు మహిళ నుంచి అక్షరాలా.. 805 రూపాయాలు వసూలు చేశాడు.

**అసలేం జరిగిందంటే..?**

మేఘా ఉపాధ్యాయ అనే ఓ మహిళ జర్నలిస్టు తన కుటుంబ సభ్యులతో కలిసి రాజస్థాన్‌లో పర్యటించేందుకు వెళ్లారు. పర్యటనలో భాగంగా రాజస్థాన్‌లోని ఖతు శ్యామ్ ఆలయాన్ని సందర్శించేందుకు మేఘా ఉపాధ్యయ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓ రోజు ఉదయం 6 గంటలకు తమ హోటల్ నుంచి బయల్దేరింది. ఇక ఉపాధ్యాయ తల్లి కూడా దర్శనం కోసం రెండు గంటల పాటు క్యూలైన్‌లో నిల్చుంది. ఈ క్రమంలో ఆమె తల్లి తీవ్ర నీరసానికి గురైంది. కడుపు నొప్పితో బాధపడుతూ వాంతులు చేసుకుంది. అప్రమత్తమైన మేఘా ఉపాధ్యాయ తన తల్లిని ఆలయానికి సమీపంలో ఉన్న ఓ హోటల్‌కు తీసుకెళ్లింది. తన తల్లి వాంతులు చేసుకుంటుందని, కాస్త ఓ ఐదు నిమిషాలు వాష్ రూమ్ యూజ్ చేసుకుంటామని చెప్పింది. కానీ హోటల్ యజమాని అందుకు అంగీకరించలేదు. అద్దెకు గది తీసుకోవాలని తేల్చిచెప్పాడు. మాకు రూమ్ అవసరం లేదు.. కేవలం వాష్‌రూమ్ కావాలి. అది కూడా 5 నుంచి 10 నిమిషాలు మాత్రమే అని చెప్పారు. ఎమర్జెన్సీ అని వేడుకున్నారు. తన వైపు రిసెప్షనిస్ట్ ఒకరకంగా చూసి.. 5 నిమిషాలు వాష్‌రూమ్ యూజ్ చేస్తే రూ. 805 చెల్లించాలని చెప్పాడు. వేరే దారి లేక.. అత్యవసరం కాబట్టి ఆ హోటల్‌లోనే వాష్‌రూమ్ ఉపయోగించుకుని రూ. 805 చెల్లించినట్లు మేఘా ఉపాధ్యాయ పేర్కొన్నారు. తాము బస చేసిన హోటల్ ఆలయానికి 7 కిలోమీటర్ల దూరంలో ఉండడంతో అక్కడికి వెళ్లలేకపోయామని మేఘా ఉపాధ్యాయ తెలిపారు.




# 'ఇండస్ వివా'తో స్వయం ఉపాధి

**ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. సుబ్రహ్మణ్యం**

**విశాఖపట్నం,మే 1(ప్రజాక్షేత్రం):** బెంగళూరుకు చెందిన డైరెక్ట్ సెల్లింగ్ కంపెనీ ఇండస్ వివా హెల్త్ సైన్సెస్ ఇటీవల తన 11వ విజయోత్సవాన్ని విజయవాడలో ఘనంగా నిర్వహించింది.ఈ కార్యక్రమాన్ని ఇండస్ వివా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. సుబ్రహ్మణ్యం,నిర్వహణ బృందం సభ్యులు, ఆంధ్రప్రదేశ్,తెలంగాణ నుండి అగ్ర పంపిణీదారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మీరు రోజు క్రమశిక్షణతో కంపెనీ ఉత్పత్తుల అమ్మకానికి చేసే ప్రయత్నం మీకల సహకారానికి నాంది పలుకుతుందన్నారు. పరిచయాల నెట్వర్క్ ద్వారా కంపెనీ ఉత్పత్తుల అమ్మకాలు ఒక సేల్స్ మ్యాన్ లా కాకుండా, ఒక ఫ్యాషన్ గా సాగితే లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. మెరుగైన ఆరోగ్యానికి ఉపయోగపడే ఉత్పత్తులు ప్రత్యక్ష అమ్మకాలతో ఊహించిన దానికి మించి, మీ శ్రమకు తగిన ఫలితాన్ని పొందొచ్చన్నారు. ఒక రాయిని శిల్పంగా మలచడంలో కళాకారుడికి నైపుణ్యం ఎంత ఉంటుందో, నేటి సమాజంలో ఉన్నత వ్యక్తిగా ఎవరి దగ్గర పని చేయకుండా,తనకు తానుగా, ఒక శిల్పి లా తన సొంత వ్యాపార సామ్రాజ్యాన్ని సృష్టించుకునే అవకాశం ఇండస్ వీవా కంపెనీ కల్పిస్తుందన్నారు. ఈరోజుల్లో ప్రభుత్వ ఉద్యోగాలు ఎంత కష్టమో, పెట్టుబడి పెట్టి వ్యాపారాలు ప్రారంభించడం అంతే కష్టమని,ఇక్కడ ఎలాంటి పెట్టుబడి లేకుండా మీయొక్క మార్కెటింగ్ స్కిల్ తో సొంత వ్యాపారంలా ఆశించిన దానికన్నా మించిన ఆదాయాన్ని ఇండస్ వీవా లో పొందే అవకాశం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.వేడుక సందర్భంగా,డాక్టర్ మంజిత్ ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ వెల్నెస్, పోషకాహారంపై అంతర్ద ష్టితో కూడిన ప్రసంగం చేశారు.కె.వి.ఎన్. శ్రీనివాస్, సందీప్ రెడ్డి,అర్చన సందీప్, రామకృష్ణ గవిర్నేని,పవన్ కుమార్ నారాయణం,ప్రముఖ నాయకులు ఇండస్ వివాతో వ్యాపార వృద్ధి,విజయాలు, భవిష్యత్తు అవకాశాల గురించి మాట్లాడారు.ఈ కార్యక్రమం కంపెనీ యొక్క అద్భుతమైన ప్రయాణాన్ని గొప్పగా ఆవిష్కరించింది.దేశవ్యాప్తంగా వెల్నెస్, వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి దాని నిబద్ధతను బలోపేతం చేసింది.ముఖ్యంగా,ఇండస్ వివా హెల్త్ సైన్సెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాల విభాగంలో గుర్తింపు పొందిన డైరెక్ట్ సెల్లింగ్ సంస్థగా నమోదు చేయబడింది అని తెలిపారు.

# మేడే స్ఫూర్తితో కార్మికుల అక్రమ తొలగింపును అడ్డుకుంటాం

**మేడే ప్రతిజ్ఞ చేసిన ఏ ఐ టి యు సి**

**గాజువాక,మే 1(ప్రజాక్షేత్రం):** మేడే స్ఫూర్తితో విశాఖ ఉక్కు లో కాంట్రాక్టు కార్మికుల అక్రమ తొలగింపును అడ్డుకుంటామని ఏ ఐ టి యు సి రాష్ట్ర సమితి సభ్యుడు డాక్టర్ బూసి వెంకట రావు అన్నారు. 139 వ మే దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రోజు ఉక్కు లేబర్ గేటు వద్ద జరిగిన కార్యక్రమంలో పరిశ్రమను , తమ ఉద్యోగాలను కాపాడుకోవడానికి మేడే స్ఫూర్తితో పోరాటం ఉదృతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం వెంకట రావు మాట్లాడుతూ అర్ధంతరంగా వేల సంఖ్యలో కార్మికుల తొలగింపుకు యాజమాన్యం కుట్రలు పన్నుతోందని,మెడికల్ టెస్టులు,ఆఫ్ లైన్ పాస్ లు అలవెన్సులు నిలిపివేతలతో స్టీల్ కాంట్రాక్టు లేబర్లను మానసిక వత్తిడి యాజమాన్యం గురిచేస్తుందని ఈ భయ పెట్టే పద్ధతి మానుకోవాలని హెచ్చరించారు.కార్మికుల తొలగింపు కు స్వస్తి చెప్పి నిలిపి వేసి ఆపేసిన అలవెన్సులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విశాఖ జిల్లా సమితి సభ్యుడు చుక్కా శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పిలక అప్పల రెడ్డి,జీ తిరుపతి రావు, సూర్యారావు,సారధి,మూర మహేశ్,లగు పూర్తి,తుఫాన్ బిరువా,తులసి,చిన తల్లి తదితరులు పాల్గొన్నారు.




# రైస్ మిల్ ఆపరేటర్ శాఖఆధ్వర్యంలో మే డే 139 వ పురస్కరించుకొని సిఐటియు జెండావిష్కరణ

**సిపిఎం మండల కమిటీ సభ్యులు దండిసతీష్**

**జమ్మికుంట,మే 01 (ప్రజాక్షేత్రం):** జమ్మికుంట పట్టణంలోని స్థానిక రైస్ మిల్ ఆపరేటర్ శాఖ ఆధ్వర్యంలో మే డే 139 వ పురస్కరించుకొని సిఐటియు జెండావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు దండిసతీష్ హాజరై మాట్లాడుతూ పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో 1886 చికాగో నగరంలో కార్మికులందరూ కలిసి ఉద్యమం చేస్తున్న సమయంలో కార్మికులకు పై అమెరికా ప్రభుత్వం కాల్పులు జరపడం మూలాన కొంత మంది కార్మికులు చనిపోవడం జరిగింది అదే స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా కార్మికులందరూ ఎనిమిది గంటల పని కావాలని 1886 నుండి 1890 వరకు పోరాటం చేసి 8 గంటల పని దినాలు సాధించు కోవడం జరిగింది.చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాడాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు దండిసతీష్ అన్నారు.గతంలో బ్రిటిష్ వాళ్లు పన్నుల రూపంలో ప్రజలను కార్మికులను రైతులను దోచుకునేవారు అట్లాగే ఇప్పుడు బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా నలభై నాలుగు లేబర్ చట్టాలను నాలుగు కోడులుగా కుదించి కార్మికుల పొట్ట కొట్టే విధంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.స్వతంత్రం సిద్ధించి దాదాపు 8 దశాబ్దాలు అయిన కార్మికులకు కనీస వేతనాలు రైతులకు గిట్టుబాటు ధర చట్టం చేయలేకపోవడం సిగ్గుచేటు అన్నారు నూతనంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసేంతవరకు అట్లాగే రైతులకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.జూన్ 20న అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నామని ఈ సమ్మెలో కార్మికులు రైతులు ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బైరం సమ్మయ్య,గడ్డం శోభన్, వడ్లూరి కిషోర్ కుమార్, ఆడేపు రాయనరసు,కన్నం సదానందం,బానసాని పులేందర్,పుల్లూరి రాములు, ఆడపి సాంబయ్య,వెంకటేష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# నిర్మాతగానే చాలా నేర్చుకున్నా




స్టార్ హీరోయిన్ సమంత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. యాక్టర్ గా వైవిధ్యమైన పాత్రలతో అలరించిన సమంత నిర్మాతగానూ తొలి అడుగు వేసేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కంద్రేగుల తెరకెక్కిన ఫస్ట్ మూవీ 'శుభం' ఈ నెల 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. నటిగా కంటే నిర్మాతగానే ఎక్కువ విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. రిస్క్ తీసుకుంటేనే జీవితంలో ముందుకు సాగుతామన్నారు.

"రిస్క్ తీసుకోకుండా అభివృద్ధిని ఆశించలేం. నాకు సవాళ్లను ఎదుర్కోవడం నాకు ఇష్టం. ఎన్నోసార్లు రిస్క్ తీసుకున్నాను. 15 సంవత్సరాల నా కెరీర్‌లో కథల గురించి తెలుసుకున్నాను. ఆ అనుభవంతోనే నిర్మాతగా మారాను. నాకు మంచి టీమ్ దొరికింది. సినిమాలో భాగమైనప్పుడు నటిగా కంటే నిర్మాతగా ఎక్కువ బాధ్యతలు ఉంటాయని అర్థమైంది. ఎన్నో విషయాలను పరిశీలించాలి. నేను ఈ సినిమా షూటింగ్ సమయంలో ప్రొడ్యూసర్‌గా ఎన్నో విషయాల గురించి సమగ్రంగా తెలుసుకున్నాను. ఇంకా తెలుసుకోవాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని భావిస్తున్నాను. ఒకే రకమైన చిత్రాలకు పరిమితం కావాలని నేను అనుకోవడం లేదు. ఎన్నో కథలు వినడానికి సిద్ధంగా ఉన్నాను. ఒక మహిళగా నాకు ఎలాంటి చిత్రాలు నచ్చుతాయో అలాంటి వాటిని నిర్మించాలని భావిస్తున్నా. రొటీన్‌కు భిన్నమైన కథలను రూపొందిస్తాను" అని సమంత మీడియాతో అన్నారు. 'శుభం' సినిమా కచ్చితంగా ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకుంటుందని నమ్మకం ఉందన్నారు.

ఈ సినిమాలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. వినోదం నిండిన హారర్ థ్రిల్లర్‌గా ముస్తాబైనట్లు ట్రైలర్ ఆధారంగా అర్థమవుతోంది. ఓ ఊర్లోని మహిళలంతా ఒక సీరియల్ చూస్తూ దెయ్యం పట్టినట్లుగా ప్రవర్తించడం.. వాళ్ల బారి నుంచి ప్రాణాలు కాపాడుకునేందుకు ఆ ఊర్లోని మగవాళ్లంతా అష్టకష్టాలు పడటం.. ఆఖర్లో సమంత మాతాజీగా ప్రత్యేక పాత్రలో కనిపించడం ట్రైలర్‌లో ఆకర్షణగా నిలిచాయి.


## రజనీకాంత్ చెప్పిన ఆ మాటే నన్ను సక్సెస్ చేసింది

విక్టరీ వెంకటేశ్ తన సినీ ప్రస్థానం, వ్యక్తిగత అభిరుచులపై ఎప్పుడూ ఆసక్తికరంగా స్పందిస్తుంటారు. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ, కుటుంబ ప్రేక్షకులకు దగ్గరగా ఉంటూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో, తన కెరీర్‌ను, ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేసిన ఓ కీలక విషయాన్ని ఆయన పంచుకున్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్ తనకు ఇచ్చిన ఓ అమూల్యమైన సలహా గురించి వెంకటేశ్ వెల్లడించారు. తాను చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన తొలినాళ్ల నుంచి రజనీకాంత్‌తో తనకు మంచి అనుబంధం ఉందని వెంకటేశ్ గుర్తుచేసుకున్నారు. రజినీకాంత్ తన తండ్రి రామానాయుడుతో కూడా సినిమాలు చేశారని చెప్పారు. ఆ సమయంలో రజనీకాంత్ తనకు ఒక ముఖ్యమైన మాట చెప్పారన్నారు. "సినిమా విడుదల సమయంలో నీ పోస్టర్లు వేశారా, భారీ కటౌట్లు పెట్టారా అనే విషయాల గురించి ఎక్కువగా ఆలోచించవద్దు. పోస్టర్‌లోని ముఖం సరిగ్గా కనిపిస్తుందా లేదా అని కూడా పట్టించుకోవాల్సిన పనిలేదు. నువ్వు చేయాల్సిందల్లా మంచి కథలు ఎంచుకుని, మంచి సినిమాలు చేయడం. అవే నిన్ను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తాయి" అని రజనీకాంత్ హితవు పలికినట్లు వెంకటేశ్ వివరించారు.



## స్టార్ హీరోయిన్‌కు అరుదైన వ్యాధి..!

కోలీవుడ్ స్టార్ హీరోయిన్ శృతి హాసన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 'ఓ మై ఫ్రెండ్' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అయింది. ఆ తర్వాత టాలీవుడ్, కోలీవుడ్ స్టార్స్ పవన్ కళ్యాణ్ సూర్య, రవితేజ, మహేష్ బాబు, రామ్ చరణ్, ఎన్టీఆర్, అజిత్ కుమార్, దళపతి విజయ్, విజయ్ సేతుపతి, బాలకృష్ణ, వంటి వారితో నటించి ఫుల్ పాపులారిటీ తెచ్చుకుంది. చివరగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ 'సలార్' చిత్రంలో నటించి బ్లాక్ బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం శృతి హాసన్ సూపర్ స్టార్ రజినీకాంత్ 'కూలీ' సినిమాలో కీలక పాత్రలో నటిస్తోంది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కళానిధి మారణ్ సన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. అయితే ఈ మూవీ భారీ అంచనాల మధ్య ఆగస్టు 14న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఓ వైపు వరుస సినిమాల్లో నటిస్తూనే సోషల్ మీడియాలోనూ ఈ అమ్మడు ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా, శృతి హాసన్ ఓ ప్రమాదకరమైన వ్యాధితో బాధపడుతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించింది. కానీ ఆమె వచ్చిన వ్యాధి ఏంటో చెప్పలేదు. ప్రస్తుతం శృతి పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో అది చూసిన ఫ్యాన్స్, నెటిజన్లు కంగారు పడిపోతున్నారు. ఆమెకు ఏమైందో అని ఆందోళన చెందుతున్నారు.



## హీరో అజిత్‌కు గాయం..




కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ చెన్నైలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన కాలికి స్వల్ప గాయమైందని, ప్రమాదమేమీ లేదని వైద్యులు వెల్లడించినట్టు నటుడి టీమ్ జాతీయ మీడియాకు తెలిపింది. బుధవారం రాత్రి వరకు డిశ్చార్జ్ అయ్యే అవకాశాలున్నాయని పేర్కొంది. అజిత్ ఆరోగ్యంపై ఆందోళన వద్దని అభిమానులకు సూచించింది. పద్మభూషణ్ అవార్డు స్వీకరణ అనంతరం అజిత్ కుటుంబం దిల్లీ నుంచి చెన్నై ఎయిర్‌పోర్టుకు మంగళవారం రాత్రి చేరుకుంది. అజిత్ రాకపై సమాచారం అందుకున్న అభిమానులు ఆ సమయంలోనే భారీ సంఖ్యలో ఎయిర్ పోర్ట్ కు చేరుకొని స్వాగతం పలికేందుకు నటుడి వైపు దూసుకురావడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ ఘటనలోనే అజిత్ కాలికి స్వల్ప గాయమైనట్టు టీమ్ వివరించింది.

## శర్వానంద్ కొత్త సినిమాకు పవర్‌ఫుల్ టైటిల్

టాలీవుడ్ యంగ్ హీరో శర్వానంద్, ప్రముఖ దర్శకుడు సంపత్ నంది కాంబినేషన్‌లో ఒక మూవీ రానున్న విషయం తెలిసిందే. శర్వా నటిస్తున్న 38వ చిత్రం ఇది. తాజాగా మేకర్స్ ఈ మూవీ టైటిల్‌ను ఓ ఆసక్తికర వీడియో ద్వారా రివీల్ చేశారు. ఈ సినిమాకు 'భోగి' అనే పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. "ప్రతి రక్తపు బొట్టుకూ ఒక కారణం ఉంటుంది. ప్రతి పండుగకూ ఒక ఉద్దేశం ఉంటుంది" అనే ఇంట్రెస్టింగ్ క్యాప్షన్‌తో ఈ టైటిల్ రివీల్ వీడియోను విడుదల చేశారు. అలాగే ఈ భారీ ప్రాజెక్ట్ షూటింగ్ మొదలు పెట్టినట్టు మేకర్స్ ప్రకటించారు. కాగా, 1960లో తెలంగాణ మహారాష్ట్ర బార్డర్‌లో జరిగే పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం రాబోతోందని తెలుస్తోంది. ఈ మూవీని ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీసత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ నిర్మిస్తోంది. శర్వా సరసన అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతీ కథానాయికలుగా



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330